ప్రజాశక్తి ఆదివారం అనుబంధం

57408
57409
Entered

జూన్ 27, 2010

ఆటా! క్రూర వేటా!!

హ్యాపీబర్త్‌డే

(2010 జూన్ 27 నుంచి 2010 జూలై 3 వరకు)

వి. నాగహర్షిత
6సం॥, జూన్-2004
సంధ్య-రాజశేఖర్
నాగర్‌కర్నూలు-మ॥నగర్

వి.రిషిత్ ప్రణవ్
3సం॥, జూన్-2007
శారద-రాజశేఖర్
నిజామాబాద్

హంజా మోయినుద్దీన్
1సం॥, జూన్-2009
నాజియా-మేరాజ్
కొంపల్లి-రంగారెడ్డి

సనా సానియా
5సం॥, జూన్-2005
సమ్రీన్-అన్వర్
దోమల్‌గూడ-హైదరాబాద్

హుస్సేన్ గులాం మోయినుద్దీన్
3సం॥, జూన్-2007
నాజియా-మేరాజ్
కొంపల్లి-రంగారెడ్డి

హర్షిత
1సం॥, జూన్-2009
మాధవి-రాజు
గాంధారి-నిజామాబాద్

సోయేల్
5సం॥, జూన్-2005
షబానా-అక్బర్
దోమల్‌గూడ-హైదరాబాద్

సల్మాన్ ఆదిల్
3సం॥, జూన్-2007
సమ్రీన్-అన్వర్
దోమల్‌గూడ-హైదరాబాద్

చందన
1సం॥, జులై-1
రేణుక-లక్ష్మణ్
గజ్వేల్-మెదక్

సాధియా
1సం॥, జూన్-28
షబానా-ముతహర్
వెంకటాచలం-నెల్లూరు

ఆహ్వానం

మీ చిన్నారులకు కూడా ఇలా పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పాలని ఆశ పడుతున్నారా! అయితే ఆలస్యం ఎందుకండి! వెంటనే పోస్ట్ కార్డు తీసుకోండి. దాని మీద మీ బాబు- పాప పేరు, పుట్టిన తేదీ, నెల, సంవత్సరం, ఊరు, తల్లిదండ్రుల వివరాలు రాసి పోస్ట్ చేయండి. అన్నట్టు కార్డు పై కలర్ ఫొటో అతికించడం మరువకండి. అయితే మీ చిన్నారి వివరాలను 15 రోజుల ముందుగానే మాకు అందేవిధంగా పంపగలరు.

మా చిరునామా
హ్యాపీ బర్త్‌డే, ప్రజాశక్తి ప్లాట్ నెం. 21/1,
ఎం.హెచ్ భవన్
ఆజామాబాద్ ఇండస్ట్రియల్ ఏరియా, బాగ్‌లింగంపల్లి,
హైదరాబాద్-500 020
email-
venkateshcartoon@gmail.com

ENTERED

మనలో మాట

తొలకరి ఒకపరి

ఓ పాతికేళ్ల క్రితం రెండో తరగతి తెలుగు వాచకంలో ఒక గేయం ఉండేది. దాని పేరు తొలకరి. 'తొలకరి ఒకపరి/ తొంగిచూడగా/ తళతళ మిలమిల/ మెరుపు మెరిసెను' అంటూ ప్రారంభమవుతుంది. ఆ తరువాత వరుసగా ఏమేమి సంభవిస్తాయో వివరిస్తుంది. 'కిలకిల కళకళ పాప మురిసెను' అని ముగుస్తుంది. ధ్వన్య పదాల కూర్పుతో హాయిగా సాగుతుందా గేయం.

తొలకరి తొంగిచూసిన ప్రతిసారీ రైతును ఇలాంటి వరుస అనుభవాలే పలకరిస్తాయి. కాకపోతే అవి ఆహ్లాదంగా ఉండవు. విలవిల వలవల ఏడ్పిస్తాయి. కలకలంగానూ, కలవరంగానూ ఉంటాయి.

తొలకరి చినుకులు వర్షించకముందే విత్తనాల సమస్య పలకరిస్తుంది. 'అంతా సిద్ధం... విత్తనాలు పుష్కలం...' అని అమాత్యులు చెబుతూనే ఉంటారు. రైతులు తీసుకుపోవడానికి వస్తే- 'నో స్టాకు' బోర్డులు దర్శనమిస్తాయి. అధికారుల మాటల మూటలు తప్ప- కావాల్సిన విత్తనాల మూటలు దొరకవు. బయట విత్తన వ్యాపారులను ఆశ్రయించడం అనివార్యమవుతుంది. వేలకు వేలు వెచ్చించాల్సి వస్తోంది. తీరా, ఆ విత్తనాలు మొలకెత్తుతాయో లేదో నష్టపోయాకగానీ తెలియదు.

ఎరువులదీ అదే దారి. అవసరానికి తగినంత లభ్యం కావు. ఏటా ఈ కొరత ఎదురవుతూనే ఉన్నా- పాలకులకు ఎందుకని లెక్క తెలీదో అర్థం కాదు. రైతంటే ఈ లెక్కలేనితనం ఎందుకో మరి! ధరలు ఏటేటా పైకి ఎగసిపోతూనే ఉన్నాయ్! రైతులకిచ్చే రాయితీలు హరించుకుపోయి, పెద్దల ఖాతాలో చేరిపోతున్నాయి. ఇక, సాధారణ రైతులకు వ్యవసాయ రుణాలూ ఎండమావే! పరపతి లేక, ప్రభుత్వం ఆదుకోక- వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తోంది!

ఇన్ని తంటాలు పడి, అంతా సిద్ధం చేసుకుంటే... సకాలంలో వర్షం వస్తుందో రాదో! విత్తనం మొలకెత్తుతుందో, కొడిగడుతుందో! ఎరువు, పురుగుమందూ చేనుకు బలమిస్తాయో, బలి తీసుకుంటాయో! పంట చేతికొస్తుందో, పోతుందో! వస్తే- శ్రమకు, పెట్టుబడికీ గిట్టుబాటు దక్కుతుందో లేదో! ఏటా తొలకరి ఒకపరే... అన్నదాతకు మాత్రం ఈ కష్టాల్ నష్టాల్ పదేపదే!!

దేశపు వెన్నెముకకు ఇన్ని సందేహాలూ సందిగ్ధాలూ, ఇన్నన్ని వరుస కష్టాలూ సాగు నష్టాలూ నిత్యం వెన్నంటి వేటాడుతుంటే- ఈ దేశం తన కాళ్లపై తాను నిటారుగా ఎలా నిలబడగలుగుతుంది? వెన్నెముకను నిలబెట్టుకోకుండా- ఎంత ఎదిగితే మాత్రం ఏం లాభం? ఈ సత్యం ఏలినవాళ్లకు తెలియదని కాదు... తెలియనట్లు నటిస్తుంటారు. నోటితో నవ్వి నొసటితో వెక్కిరిస్తుంటారు రైతును.

★

ఈ సంచికలో....

టపా	...	2
నవ్వుల్ పువ్వుల్	...	3
కవిత్వమ్	...	6
తెలుసుకుందామా	...	8
క్రైమ్‌కథ	...	10
రుచి	...	11
చూద్దామా	...	12
అట్టమీది కథ	...	14
వికాసం	...	20
తెల్సా	...	21
బాలనేస్తాలు	...	22
మాటలకోట	...	24

ఇంకా...

స్ఫూర్తి ... 4

వర్గ వ్యూహాలకు
పెద్ద బాలశిక్ష



కొత్తపుస్తకాలు ... 7

హక్కుల న్యాయవాది
పాక్షిక కథనం

కథ ... 18

మరో అజామిళుడు



ఆలోచింపచేసిన 'సెల్ కథ'

జూన్ రెండవవారం ప్రజాశక్తి అనుబంధంలో అట్టమీది కథ 'సెల్ పాట్లు... ఫీట్లు...' చదివిన తర్వాత నేడు చిన్నపిల్లల నుండి పెద్దల వరకు ప్రతి ఒక్కరూ నిత్యావసర వస్తువుగా ఉపయోగించే సెల్లుల ద్వారా లాభాల కన్నా నష్టాలే అధికంగా వున్నాయి. నిత్యం సెల్లుల్లో మాట్లాడడం ద్వారా మనకు మనమే అనేక జబ్బులు కొని తెచ్చుకుంటున్నామా అనిపిస్తుంది. సెల్లుల్లో అవసరం లేని విషయాలు కూడా మాట్లాడుతూ జేబుకు చిల్లు పెట్టుకుంటున్నారు. ఈ సెల్లుల ద్వారా కూడా తరిగిపోతున్న మానవ సంబంధాల గూర్చి ఈ కథనం అందరినీ ఆలోచింపచేస్తుందని ఆశిద్దాం.

కామిడి సతీష్‌రెడ్డి, పరకాల.

చైతన్యపరిచిన 'పెళ్లి పుట్టుపూర్వోత్తరాలు' వ్యాసం

స్ఫూర్తి శీర్షిక ద్వారా వివాహ వ్యవస్థ స్వీయ అనుభవాలు చైతన్యానికి దోహదపడే అంశాలు తెలియజేసినందుకు కామ్రేడ్ బి.హైమావతి గార్కి అభినందనలు. ఉద్యమాలకు అంకితమైన ఈమె వ్యాసం పాఠకులకు స్ఫూర్తి, చైతన్యం కలిగిస్తుందని ఆశిస్తాను.

ఆహ్వానిస్తున్న సైజీరియా వ్యాసం ద్వారా అనేక విషయాలు తెలిశాయి.

టి.శ్రీరామ్మూర్తి, గాజువాక.

చిరస్మరణీయుడు రవీంద్రనాథ్ టాగూర్

ప్రజాశక్తి ఆదివారం స్నేహలో ప్రచురించిన రవీంద్రనాథ్ టాగూర్ 150వ జయంతి ప్రత్యేక సంచిక విశేషంగా ఆకర్షించింది. విశ్వకవి జీవితం ఓ పుస్తకం. భారతదేశంలో అరుదైన వ్యక్తిగా టాగూర్ గుర్తింపు పొందాడు. టాగూర్ రచించిన కథలు, రచనలు, కవితలు చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయాయి. మానవతావాది, సామాజిక భావ శిల్పిగా ప్రపంచ ఖ్యాతి పొందాడు. దోపిడీ పై ఎక్కుపెట్టిన విల్లు రవీంద్రనాథ్ రచించిన నాటకం 'రక్తకరబీ'. కళాకారులకు గొప్ప కానుక. టాగూర్ 'గీతాంజలి' కవుల హృదయంలో ఆఖండ జ్యోతిలా వెలిగింది. రవీంద్రుని సృష్టి 'గోరా' చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయింది. చిత్రకారునిగా అనేక చిత్రాలు నేటికీ సజీవంగా దర్శనమిస్తాయి. జాతీయ గీతం 'జనగణమణ అధినాయక జయహే' భారతదేశ చరిత్రను దేశ విదేశాలలో వినిపించాడు. టాగూర్ కలల స్వప్నం విద్యాకుసుమం 'శాంతినికేతన్' బెంగాల్‌కే గర్వకారణంగా సరస్వతీ నిలయంగా ప్రఖ్యాతి గాంచింది. 'కాబూలీవాలా, కొత్తా పాత' కథలు అందరికి ఆదర్శనీయం. సంగీతంలో, రంగస్థలంలో రవీంద్రుడు ప్రముఖ పాత్ర వహించాడు. అనేక గౌరవాలు, సన్మానాలు, బిరుదులు పొందిన రవీంద్రుని జీవితం అందరికీ ఆదర్శనీయం. బెంగాల్ వైట్ టైగర్ రవీంద్రనాథ్ టాగూర్ చిరస్మరణీయుడు.

డి.వై.రాజు, గణపవరం.

'కోట' పేర్లు ప్రచురించొచ్చుగా

రామచిలుకలను పిల్లలు పెద్దలు అందరూ ఇష్టపడతారు. మాటలకోట బీటలు వారకుండా చూడాలి. పూరించినవారి, విజేతల పేర్లు వేస్తే పాపం ఎగిరి గంతేస్తారు. నిజానికి మన మయసభ వంటివే త్రీడీ చిత్రాలు. కానీ ఈ చిత్రాల మాయ చూడడానికే దుర్యోధనులు లేరు.

వాస్తు రామచంద్ర, నెల్లూరు.

బజారుకెళ్లేప్పుడు జాబితా తప్పనిసరి

జూన్ 13 నాటి స్నేహ సంచికలో అట్టమీది కథగా బాసు అందించిన 'సెల్ కబుర్లన్నీ ప్రస్తుత ప్రపంచానికి అద్దం పట్టాయి. 'మనసా తెలుసా?' అంశంలో కిరణ్‌కుమార్ అందించిన వ్యాసం బావుంది. దీని ద్వారా బజారుకెళ్లేటప్పుడు మనకవసరమైన జాబితాను రాసుకుని వెళ్లడం చాలా అవసరమని తెలుస్తోంది. తద్వారా అవసరం లేనివి కొనే బాధనుండి విముక్తులవుతాం. 'బాలనేస్తాలు'లో 'ఔనా' అంశంతో పాటు జోకులు కూడా మమ్మల్ని అలరించాయి. త్రిడి చిత్రాల మాయను చిత్రాల మాయను చిత్రీకరించిన భావ చిత్రకారుడి ప్రతిభకు పట్టాభిషేకం చేయాల్సిందేననిపించింది. 'నవ్వుల్ పువ్వుల్' చక్కగా గిలిగింతలు పెట్టాయి. గత 20 వారాలుగా మమ్మల్నందరినీ ఆకట్టుకున్న 'వియత్నాం గెరిల్లా' రచయితకు, అనువాదకునికి ధన్యవాదాలు. తెలుసుకుందామా బాగుంది. 'చూద్దామా' ప్రత్యక్ష సందర్శానుభూతిని కల్గించాయి. 'మనలో మాట' బావుంది. తిరుపతి

లడ్డుకు అంటిన కులజాడ్యం అమానుషం! దారుణం!!

నేమాన సుభాష్ చంద్రబోస్, శ్రీకాకుళం.

సైజీరియా వెళ్లాలనిపించింది

జూన్ 13 సంచికలో 'ఆహ్వానిస్తున్న సైజీరియా' విశేషాలు ఆకర్షించాయి. శ్రీలంకలోని సరన్‌దీప్ దగ్గరి ఈ నగరం నిజంగా పర్యాటకులకు ఎంతో ఆనందం కలుగజేస్తుందనడం సత్యం. అద్దాలగోడ, అందమైన గుహల్లో పెయింటింగ్, తోటలు వాటి విశేషాలు చదువుతోంటే ఒకసారి వెళ్లి చూసి వస్తే బాగుంటుందనిపించింది.

ఆచార్య నూతి నారాయణరావు, హైదరాబాద్.

★

కథలకు ఆహ్వానం

మన చుట్టూ అనేక సంఘటనలు జరుగుతుంటాయి. వీటిలో ఎన్నో సంఘటనలు మనసును మెలిపెడుతుంటాయి. అవి సామాజికమైనవి కావచ్చు. ఆర్థికమైనవి కావచ్చు. మరేవైనా కావచ్చు. వాటిని ప్రతిబింబించే... బాధితులను చైతన్యపరిచే... సామాజిక స్పృహ కలిగించే... కథలను మాకు పంపండి. ప్రచురిస్తాం. ఆకర్షణీయమైన పారితోషికం వుంటుంది. అయితే తెల్లకాగితం మీద ఒకవైపు మాత్రమే రాయాలి. రాతలో ఏడు కాగితాలకు మించకూడదని మనవి.

మా చిరునామా:
కథ శీర్షికకు, ఆదివారం అనుబంధం, ప్రజాశక్తి, మోటూరు హనుమంతరావు భవన్, 21/1, అజామాబాద్ ఇండస్ట్రియల్ ఏరియా, హైదరాబాదు.

నవ్వుల్ - పువ్వుల్

గెలుపు కోడి

కస్టమర్: వెయిటర్! ఈ కోడికి ఒక్క కాలే వుందేంటి?

వెయిటర్: కోడి పందాల్లో దాని కాలు ఒకటి పోయింది సార్.



కస్టమర్: మరైతే దీన్ని తీసుకెళ్లి...గెలుపు కోడిని పట్రా.

ఐరన్ గోలీలు

పేషెంట్: డాక్టర్ నిన్న మీరిచ్చిన ఐరన్ గోలీలకు సంబంధించి ఫిర్యాదు చేయడానికి వచ్చాను.

డాక్టర్: ఏమైందయ్యా?

పేషెంట్: వర్షంలో తడుస్తూ ఇంటికెళ్లేసరికి అవి తుప్పు పట్టాయండీ...

ఊడిపోతే...

పేషెంట్: డాక్టర్ నా వెంట్రుకలు తెగ ఊడిపోతున్నాయి. ఏం చేయాలో అర్థంకావడంలేదు.

డాక్టర్: వాటిని పేపర్ బ్యాగ్‌లో పెడితేసరి.

పన్ను సమస్య

భర్త: నేను తల్చుకుంటే కోటీశ్వరుణ్ణి కాగలను.

భార్య: మరి కావచ్చు కదా. ఈ దరిద్రం తప్పుతుంది.

భర్త: కోటీశ్వరుడైతే బోలెడన్ని పన్ను సమస్యలు. అందుకే కోటీశ్వరుణ్ణి కావాలనుకోవట్లేదు.

3 కళ్లజోళ్లు

(ఓ వ్యక్తి కళ్లజోళ్ల షాపుకెళతాడు)

వ్యక్తి: మూడు కళ్లజోళ్లివ్వండి.

షాపతను: మూడు ఎందుకండి?

వ్యక్తి: ఒకటి దగ్గరవి చూడడానికి. రెండవది దూరపు వస్తువులు చూడడానికి. మూడవది మొదటి రెంటిని చూడడానికి.

ఫోన్ కాల్

శ్యామ్: ఈ భూమి మీద నువ్వు మాత్రమే మిగిలావనుకో. ఏం చేస్తావు?

రాజ్: ఫోన్ కాల్ కోసం ఎదురు చూడ్డం మానేస్తాను.

షేవింగ్

కస్టమర్: తల పని చేస్తే ఎంత తీసుకుంటారు?

సెలూన్ వాలా: 50 రూపాయలు.

కస్టమర్: షేవింగ్ చేస్తే ఎంత తీసుకుంటారు?

సెలూన్‌వాలా: 15 రూపాయలు.

కస్టమర్: అయితే నా తల షేవ్ చేయండి.

డిస్కౌంట్

జడ్జి: నువ్వు ఈ కోర్టులో కనపడడం ఇది పదవసారి. నీకు వంద రూపాయలు ఫైన్ వేస్తున్నాను.

వ్యక్తి: జడ్జిగారు. నేను మీ రెగ్యులర్ కస్టమర్‌ని కదా. డిస్కౌంట్ ఏమీ వుండదా?

భయంకరమైన ఉత్తరం

కస్టమర్: నాకు మంచి పెన్సిల్ ఇవ్వండి.

షాపు వాడు: ఏది కావాలి? మెత్తటి లెడ్ వున్నదా? గట్టి లెడ్ వున్నదా?

కస్టమర్: గట్టిదే ఇవ్వండి. నా దగ్గర అప్పు తీసుకున్న వాడు ఎంతకీ తిరిగి ఇవ్వడంలా. అతనికి ఒక భయంకరమైన ఉత్తరం రాయాలనుకుంటున్నాను.

చిన్నదే

(కొత్తగా పెళ్లయిన ఓ మహిళ పుస్తకాల షాపుకెళ్లింది)

మహిళ: సార్...నాకు మంచి వంటల పుస్తకాలు కావాలండి. ఇస్తారా?

షాపు యజమాని: పెద్దది కావాలా? చిన్నది కావాలా?

మహిళ: చిన్నది చాలండీ. మేం కొంచెమే తింటాం.

-కె.సాహిల్

జోక్స్ బాగా వేస్తారా? మరైతే ఆలస్యం ఎందుకు! కార్డు మీద రాసి పంపండి. పాఠకులను కడుపుబ్బ నవ్వించండి. మా చిరునామా:
స్నేహ, ప్రజాశక్తి దినపత్రిక, ఎం.హెచ్.భవన్, ప్లాట్‌నెం.21/1, ఆజామాబాద్, ఇండస్ట్రియల్ ఏరియా, హైదరాబాద్

స్ఫూర్తి



- కాట్రగడ్డ నర్సయ్య,
సినీరంగ ప్రముఖులు,
అభ్యుదయవాది.

వర్గ వ్యూహాలకు పెద్ద బాలశిక్ష

నాపై ప్రభావం చూపి ఆసక్తి కలిగించిన పుస్తకం మాకియవెల్లి రచించిన "ప్రిన్స్".

'ప్రిన్స్' చదివిన తరువాత ముఖ్యంగా రాచరిక రాజకీయాలలో ఉన్న లోతుపాతులు తెలుసుకున్నాను. వర్గ దృష్టితో చూస్తే ప్రతి చర్య వెనుక ఏదో ఒక ప్రయోజనం ఉంటుంది. పైపైన చూస్తే మాత్రం మాట్లాడేదానికి, చేసినదానికి చాలావరకు పొంతనలేకుండా ఉంటుంది. మాకియవెల్లి రచన రాజకీయ కుతంత్రాలపై సెటైర్. రాచరిక పద్ధతి కుతంత్రాలపై చిత్రించిన రచన. అధికార వ్యవస్థలో కుళ్ళును చూపించి ప్రజలను ఎలా అణగద్రొక్కవచ్చో ప్రజాభిప్రాయ అవసరం లేకుండా రాజ్యాధికారం ఎలా చేజిక్కించుకోవచ్చునో దీంట్లో తెలుస్తుంది. భగవద్గీతలోనూ అర్జునుడు అస్మదీయులు అంటూ అస్త్రశస్త్రాలు పారవేసిన తరువాత కృష్ణుడు యుద్ధంలో గెలుపే ముఖ్యమని వివిధ ఉదాహరణలు చూపించాడు. యుద్ధనీతి ప్రబోధించి పోరాటం కొనసాగించమని నీవు నిమిత్తమాత్రుడవని చెబుతారు. కాని గీతలోనూ రాజకీయంగా అణగదొక్కబడిన ప్రజల గురించి ఏ విధమైన పరిశీలన అగుపడదు. అయితే ప్రజల గురించి పరిశీలన చేసింది మార్క్స్ మాత్రమే. పై ధోరణికి యాంటీ థీసెస్‌గా వారు పోరాట అనుభవాన్ని ఎలా పొందుతారో, వారు చైతన్యపరచడం ఎలాగో చూపారు. మాకియవెల్లి రచన చదివాక వాటన్నిటి గురించి తెలుసుకోవాలన్న జిజ్ఞాస నాలో పెరిగింది. సాంఘిక, సామాజిక మార్పులు కోరే వారు జరిపే పోరాటాలు అన్న విషయాలపై మీద పరిశీలన ప్రారంభించాను. తత్వశాస్త్ర స్థాయిలో రచించబడిన గ్రంథాలే కాకుండా 'కమ్యూనిస్టు మ్యానిఫెస్టో' అంతకు ముందు వచ్చిన వివరాలు పరిశీలించడం జరిగింది. ప్రజా పోరాటాలలోనికి ప్రజలను ఎలా పాల్గొనేటట్లు చేయడం గురించి చదవడంలో గోర్కి నవల 'అమ్మ' సహాయపడింది. పెట్టుబడిదారీ విధానాలలో దోపిడీకి వ్యతిరేకంగా సంఘటితపరచడం చూట్టానికి వీలు అయింది.

అదేవిధంగా టాల్‌స్టాయ్ రచన 'వార్ & పీస్' చదవాలనిపించింది. ఆయన పుస్తకాలను అర్థం చేసుకోవడం చాలా కష్టం. వెనుక చదివింది గుర్తు ఉండదు. వెనుకకు వెళ్ళడం, ఆ పేర్లు అన్ని గుర్తు చేసుకోవడం పెద్ద పని.

తరువాత దక్షిణ అమెరికాలో యూరోపియన్ గుత్తాధిపత్యానికి వ్యతిరేకంగా గువేరా గెరిల్లా విధానాలు కాస్ట్రో సూచనలు పరిశీలించాను. మావో విధానాలు, లెనిన్ వ్యూహ రచన, ఎత్తుగడలు పరిశీలన అవసరం అనిపించింది.

మాది స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న కుటుంబం అనేది తెలిసిందే. సమాంతరంగా కమ్యూనిస్టు ఉద్యమాలతోను సన్నిహిత సంబంధాలుండేవి. ప్రజాశక్తి నగర్‌కు స్థలం సమకూర్చడంలోనూ మా వాళ్ళు అప్పట్లో ముఖ్యపాత్ర వహించారు. ఇప్పుడు నాకు 87 ఏళ్ళు. 1945-47 మధ్య బెనారస్ యూనివర్శిటీ, 47లో మద్రాసులో చదువుకున్నాను. అప్పట్లో పుస్తకాలు బాగా చదివే అలవాటు. అది ఇప్పటికీ ఉంది. ఆ క్రమంలోనే మాకియవెల్లి పుస్తకం కొని చదివాను. అందులోని కుటిలనీతులూ వర్గ వ్యూహాలు బాగా ఆకట్టుకున్నాయి. మా బాబాయి శ్రీనివాసరావుగారు నవయుగ ఫిలింస్ స్థాపించి పంపిణీ రంగం ద్వారా చిత్రపరిశ్రమకు కీలక సేవలందించే అవకాశం ఇచ్చారు. 1954లో నేను నవయుగలో చేరాను. సినిమాలకు చాలా కీలకమైన ప్రచార పద్ధతుల కేంద్రీకరణ మార్చడానికి ఈ అధ్యయనం దోహదపడింది.

స్టాలిన్ జర్మన్‌తో జరిపిన పోరాటంలో జర్మన్లు రచించిన కత్తెర వ్యూహం (పేన్‌సర్) ఎలా గొరిల్లా యుద్ధాలలో బలహీనపరిచింది, ఎలా ప్రజా పోరాట వ్యూహం రచించింది, ప్రజలను పోరాటానికి సమాయత్త పరచడానికి ఎలా ప్రజాభిప్రాయాన్ని, దేశభక్తిని మేళవించింది తెలుస్తుంది. భారతీయ పురాణ కథనాలలో నమ్మబలికే శిల్పం, ప్రజలంటే లెక్కలేనితనం అర్థం అవుతుంది. పాండవులు, కౌరవులు వేసిన వ్యూహాలలో ప్రజలను ఎలా సమిధల కింద

ప్రిన్స్

మాకియవెల్లి

వైద్య సహాయాన్ని చౌకగా ప్రజలకు అందించే బదులు కార్పొరేట్ వైద్యంగా మార్చి ఖర్చు విపరీతంగా పెంచివేశారు. ఫ్యాక్షనిస్టు వారితో రాజకీయం చేస్తున్నారు. ప్రాథమిక ఉత్పత్తిని, విధానాలను మార్పు చేసి నాశనం చేశారు. వికేంద్రీకరణకు వీలు లేకుండా నగరాలలోనే రవాణా సౌకర్యం ఉన్నట్లు ఫుడ్ కార్పొరేషన్ ఇండియా గోడౌన్ నిర్మించారు. అదనపు పంట వస్తే నిల్వ చేయలేని హీనస్థితికి రైతాంగాన్ని బలిచేశారు. చివరకు వారు పండిన ధాన్యం కూడా రైసు మిల్లులో అమ్ముకోవడమే తప్ప వేరే చెయ్యలేదు. తద్వారా మద్దతు ధర కూడా ఈ మిల్లర్లే పొందుతున్నారు. వ్యూహ రచనలో పాలక వర్గాలు అనుసరిస్తున్న ద్వంద్వ ప్రమాణాలు అనగా ఒక ప్రక్క సాంఘిక సంక్షేమ దృష్టి అది ఆచరణలో అమలు పరచలేకపోయినా ప్రజలను దానివైపు చూసేటట్లు చేస్తున్నారు.

ఇలాంటివన్నీ పరిశీలించాలంటే మన మార్క్స్, లెనిన్, స్టాలిన్, మావో మొదలగు వారి రచనలు పరిశీలించాలి. వారి వ్యూహ రచన పరిశీలించాలి.

కనుక పాలకవర్గాల కోణం నుంచి మాకియవెల్లిని పరిశీలించడం వల్ల దానిని లాంచింగ్ ప్యాడ్‌లాగా వాడుకొని మిగతావి పరిశీలించగలిగాను. అలాంటి ధోరణి నాలో పెంపొందడానికి ప్రాథమికంగా మాకియవెల్లి పఠనం చాలా సహాయపడింది.

వాడబడినారో అర్థం చేసుకోవడానికి వీలైంది. ఒక విధంగా ఆ వ్యూహ రచన జీవితంలో నా వృత్తిలో ఎలా చేయాలి అన్నది ఊహించడం ప్రారంభించాను. నేను ఎంతవరకు నిజాయితీగా చేశానో చెప్పలేని పరిస్థితి. అందరూ హీరోపైనే కేంద్రీకరిస్తే ప్రచారంలో నేను మాత్రం ఇంకొక దృష్టితో పరిశీలించేవాడిని. 'రోజులు మారాయి' చిత్రంలో 'ఏరువాక సాగారో' అంటూ డాన్సు చేసే వహీదా రెహమాన్ చాలా చిన్న పాత్ర అయినా అది ఫోకస్ చేయబడింది. ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ వారి 'మనుషులు – మమతలు' వంటి చిత్రాలలో హీరో అక్కినేని కంటే హీరోయిన్ జయలలితను ఫోకస్ చేయడం జరిగింది. నమ్మినబంటులో నటీనటుల కంటే ఎడ్లపై ఫోకస్ చేయబడింది. 'ఆత్మబంధువు'లో హీరో కంటే అతని పాత్రకు ఎక్కువ ప్రాముఖ్యత ఇవ్వడం జరిగింది. ఇవన్నీ నాటి పెద్ద హీరోలకు కంటగింపుగానూ ఉండేవి. మిగతావారు దేవతలను హాలు ముందు ఏర్పాటు చేస్తే మా వాళ్ళు 'రోజులు మారాయి' చిత్రం కనకదుర్గ హాలుకు వచ్చి చూసినట్లు ప్రచారం చేశారు. అలా చేసినప్పుడు ఎంతవరకు సబబు చెప్పలేకపోయాము. కాని చాలా పనిచేసింది. ఇవన్నీ ప్రచారంలో ప్రజలను ప్రభావితం చేసే పద్ధతులే.

ఒకోసారి నేను చేసే పనులు పైవారికి అయోమయంగా ఉన్నా ఫలితాలు చూసి అనగా కలెక్షన్లు చూసి మాట్లాడేవారు కాదు. అందరూ అనుసరించే పద్ధతి కాకుండా వేరే పద్ధతిలో ఆలోచించి రూపకల్పన చేసేవాణ్ణి. తెలంగాణా పోరాటంలో ఈ విషయాలు వదిలేసి సామాజిక మార్పుల గురించి ఆలోచించేవాడిని. తెలంగాణా పోరాటంలో వ్యూహ రచన ఎత్తుగడలు అటు పాలకులను, జాగీర్దారులను ఎదుర్కొనడానికి ప్రజలను ఎలా సమాయత్తపరచింది, అప్పటి పరిస్థితులలో సమాయత్తపరచడానికి ఇరుగుపొరుగు బ్రిటిష్ పాలనలో ఉన్న ప్రాంతాల వైపు చూపటం జరిగింది. తెలంగాణా పోరాటంలో ఆయుధాలు సప్లై చేశారని కక్ష కాంగ్రెస్ ప్రభుత్వానిది. కాని ఆ మాట చెప్పడానికి ఇష్టపడక గాంధీగారు చనిపోయినప్పుడు ఆర్.ఎస్.ఎస్. వారిపై దాడి చేశారన్న సాకుతో కోస్తాలో చాలామందిని అరెస్టు చేశారు. మా నాన్న మధుసూధనరావును కూడా అప్పుడు జైలులో పెట్టారు. కాంగ్రెస్ కేంద్ర ప్రభుత్వంలో ఉన్న నెహ్రూ, పటేల్ బీభత్సం సృష్టించి పళినియప్పన్ ద్వారా సానుభూతిపరులను నానా హింసలు పెట్టి కంట్రోలు చేయాలని ఎంతో ప్రయత్నించారు. చాలామంది ఆ వత్తిడి తట్టుకోలేక ఇతర రాష్ట్రాలకు పోయారు. హింసలు పెట్టడమే కాకుండా వారి ఆత్మగౌరవాన్ని కూడా కించపరచాలని చూశారు. తాము ఒక విధంగా విజయవంతమైనామన్న భావన కలగజేశారు. కాని తరువాత ఎన్నికలలో ప్రజలందరు తిరగబడి ఓట్లను కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా వేశారు. ఎందుకంటే కమ్యూనిస్టులు జాతీయ మీడియాను వాడుకుంటూ పాలకులు గ్రామాలలో జరిపే హింసాకాండను ఫోకస్ చేశారు. అది చాలావరకు ఫలప్రదం కాబట్టి ప్రజలు మూకుమ్మడిగా కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఓట్లు వేశారు. మేనేజ్‌మెంట్ బై ఆల్టర్‌నేటివ్స్ లేక వికల్ప ప్రచారం ద్వారా సానుభూతిపరులు ప్రముఖ పాత్ర వహించారు.

యూరోపియన్ పెట్టుబడిదారులు అమెరికా, ఆఫ్రికాలలో ప్రజలపై, అచ్చట నేటివ్‌లపై విపరీతంగా జరిపిన దమనకాండ గుర్తుంచుకోవాలి. రెడ్ ఇండియన్స్‌ను 97% నుంచి వారి సంఖ్యను 3% వరకు చేయడానికి ఎలాంటి మారణహోమం చేశారో, తుపాకీ సంస్కృతితో ఎలా నాశనం చేశారో చూడవచ్చు. మాయా నాగరికత నాశనం చేశారు. అలాంటి ధోరణి అవలంబించి వారి ఆర్థిక బలాన్ని పెంచుకున్నారు. వారి ఉత్పాదన శక్తి పెంచుకున్నారు. ఉత్పాదన శక్తి పదును తగ్గకుండా నిలబెట్టుకోగలిగారు. వారి ఉత్పాదన వారి దేశంలో వీలుకాకపోతే చైనా లాంటి దేశాలలో, ఆసియా దేశాలలో పెంపొందించుకున్నారు. సోషలిస్టు దేశంగా నిలబడిన సోవియట్ యూనియన్ ఈ రోజు మాఫియా గ్యాంగుల కబంధ హస్తాలలో విలవిలలాడుతుంది. అమెరికా వాల్‌స్ట్రీట్ చాలా తీవ్ర సంక్షోభంలో పడినా చైనా, ఇండియా మొదలైన దేశాల ద్వారా నిలబెట్టుకుంటున్నారు. చివరకు వెస్ట్ బెంగాల్‌ను మమతా బెనర్జీ, మావోయిస్టు కార్యకర్తలు విచ్ఛిన్నం చేయాలని చూస్తున్నారు.

వైద్య సహాయాన్ని చౌకగా ప్రజలకు అందించే బదులు కార్పొరేట్ వైద్యంగా మార్చి ఖర్చు విపరీతంగా పెంచివేశారు. ఫ్యాక్షనిస్టు వారితో రాజకీయం చేస్తున్నారు. ప్రాథమిక ఉత్పత్తిని, విధానాలను మార్పు చేసి నాశనం చేశారు. వికేంద్రీకరణకు వీలు లేకుండా నగరాలలోనే రవాణా సౌకర్యం ఉన్నట్లు ఫుడ్ కార్పొరేషన్ ఇండియా గోడౌన్ నిర్మించారు. అదనపు పంట వస్తే నిల్వ చేయలేని హీనస్థితికి రైతాంగాన్ని బలిచేశారు. చివరకు వారు పండించిన ధాన్యం కూడా రైసు మిల్లుల్లో అమ్ముకోవడమే తప్ప వేరే చెయ్యలేదు. తద్వారా మద్దతు ధర కూడా ఈ మిల్లర్లే పొందుతున్నారు. వ్యూహ రచనలో పాలక వర్గాలు అనుసరిస్తున్న ద్వంద్వ ప్రమాణాలు అనగా ఒక ప్రక్క సాంఘిక సంక్షేమ దృష్టి అది ఆచరణలో అమలు పరచలేకపోయినా ప్రజలను దానివైపు చూసేటట్లు చేస్తున్నారు. ప్రజలు దీనావస్థలో వుంటున్నా వామపక్షాల పోరాటాలు చాలడం లేదు. సంఘటిత శ్రామిక వర్గాన్ని తగ్గించి అసంఘటిత శ్రామిక వర్గాన్ని పెంచుతున్నారు. ఒకవిధంగా హీనయానం నుండి మహాయానం దాని నుండి పూర్తి ప్రజలకు సంబంధం లేకుండా ఉన్న వజ్రయానంవలె ఉన్నత వర్గాలను మధ్యతరగతికి దూరం చేయాలని చూస్తున్నారు. ఇలాంటివన్నీ పరిశీలించాలంటే మన మార్క్స్, లెనిన్, స్టాలిన్, మావో మొదలగు వారి రచనలు పరిశీలించాలి. వారి వ్యూహ రచన పరిశీలించాలి.

కనుక పాలకవర్గాల కోణం నుంచి మాకియవెల్లిని పరిశీలించడం వల్ల దానిని లాంచింగ్ ప్యాడ్‌లాగా వాడుకొని మిగతావి పరిశీలించగలిగాను. అలాంటి ధోరణి నాలో పెంపొందడానికి ప్రాథమికంగా మాకియవెల్లి పఠనం చాలా సహాయపడింది. ★

'ప్రిన్స్' చదివిన తరువాత ముఖ్యంగా రాచరిక రాజకీయాలలో ఉన్న లోతుపాతులు తెలుసుకున్నాను. వర్గ దృష్టితో చూస్తే ప్రతి చర్య వెనుక ఏదో ఒక ప్రయోజనం ఉంటుంది. పైపైన చూస్తే మాత్రం మాట్లాడేదానికి, చేసినదానికి చాలావరకు పొంతనలేకుండా ఉంటుంది. మాకియవెల్లి రచన రాజకీయ కుతంత్రాలపై సెటైర్. రాచరిక పద్ధతి కుతంత్రాలపై చిత్రించిన రచన. అధికార వ్యవస్థలో కుళ్ళును చూపించి ప్రజలను ఎలా అణగద్రొక్కవచ్చో ప్రజాభిప్రాయ అవసరం లేకుండా రాజ్యాధికారం ఎలా చేజిక్కించుకోవచ్చునో దీంట్లో తెలుస్తుంది. భగవద్గీతలోనూ అర్జునుడు అస్మదీయులు అంటూ అస్త్రశస్త్రాలు పారవేసిన తరువాత కృష్ణుడు యుద్ధంలో గెలుపే ముఖ్యమని వివిధ ఉదాహరణలు చూపించాడు. యుద్ధనీతి ప్రబోధించి పోరాటం కొనసాగించమని నీవు నిమిత్తమాత్రుడవని చెబుతారు.



పుట్టినరోజు

పువ్వు పుట్టగానే పరిమళిస్తుంది
మనిషి పుట్టగానే ఏడుస్తాడు
పువ్వు రాలిపోయేంత వరకూ
పరిమళిస్తూనే ఉంటుంది
మనిషి మరణించేంతవరకూ
ఏడుస్తూనే వుంటాడు
ఏడుస్తూ ఏడిపిస్తూ
ఏడాదికి ఒక్కసారి నవ్వుతూ
పుట్టినరోజు జరుపుకుంటాడు
తన పుట్టినరోజు
ప్రతి వ్యక్తికి పండగరోజుగా
ఊరంతటికీ శుభదినంగా
భావిస్తాడు
తన జన్మ జగతికే ఆదర్శం
అనుకుంటాడు
ఒక కొత్త వ్యక్తిలా
కొత్త బట్టలు ధరిస్తాడు
చిరునవ్వునే కళ్ళజోడుగా ధరిస్తాడు
కోపం టోపిని తీసి
పక్కన పెడతాడు
గుండెల నిండా గర్వపు గాలుల్ని
నింపుకుంటాడు
ఆదర్శ జమిందారు
పేదలకు బట్టలు పంచిపెట్టినట్లు
తెలిసిన వాళ్లందరికీ
మిఠాయిలు పంచుతాడు
రుణగ్రస్థుల నుండి రావాల్సిన వడ్డీలా
పరిచయస్తుల నుండి
శుభాకాంక్షలను ఆశిస్తాడు
ఒక గొప్ప రోజు గడిచిందన్న తృప్తితో
ఆ రోజు నిద్రపోతాడు
తెల్లవారితే చాలు
తాను కప్పుకున్న దుప్పటితో పాటే
నిన్నటి ముసుగును కూడా
తీసి పక్కన పెడతాడు
కళ్లజోడు తీసి టోపీ ధరిస్తాడు
ఇతరులకు ఉన్నదాంట్లో
తనకు లేనిది ఏదో వెతికే ఫజిల్‌ను
టైగా కట్టుకుంటాడు
చివరకు చెప్పులు తొడుగుతాడు
మానవ సంబంధాల మధ్య
అవసరం అనే తాడు వేలాడదీసి
దానిపై రాకపోకలు సాగిస్తాడు
మాటల తూటాలు నిండిన
తుపాకి చూపించి బెదిరిస్తూ
తనకు కావాల్సింది లాక్కుంటాడు
మిఠాయిలు పంచిన
తన చేతులతోనే
కారాలు, మిరియాలు నూరుతాడు
రాగద్వేషాలను రాగయుక్తంగా
తలపించే గాయకుడవుతాడు
అనుకున్నది అనుకున్నట్లుగా జరగనప్పుడు
ఆ రోజంతా
కూర్చొని బాధ పడతాడు
నెరవేరని అత్యాశలను తలచుకుంటూ
నిత్యం మదనపడతాడు
మరో పుట్టినరోజుకు
పట్టం కట్టేంతవరకూ
ఇదే దినచర్య పునరావృతమవుతుంది
మరి పుట్టినరోజుకు మాత్రం
ఎందుకో ఈ మినహాయింపు?
దీనికి సమాధానం
ఈ రోజును రగిల్చిన మహానుభావులే
విడమర్చి చెప్పాలి!

- ఎస్. వేణుగోపాల్

మేడిపండు

నిప్పుతో నిలకడ కుదిరిన
విల్లుతో వేగం పెరిగిన
చక్రంతో చక్రం తిప్పిన నాగరికత
విజ్ఞానశాస్త్ర సాంకేతిక విశ్వరూపాన్ని
వేయి పడగల పాశ్చాత్య పారిశ్రామిక సంస్కృతిని
క్షిపణి శక్తిగా మలచుకుని
పెట్టుబడి చాణక్యం మొదలుపెట్టి
ఆర్థిక సామ్రాజ్య వాదానికి తెరలేపింది
వాణిజ్యవలతో భూగోళాన్ని పట్టేసింది
ప్రవర్తనతో శ్రీకృష్ణావతారమెత్తింది
ఫ్యాషన్లకు దీపం పురుగులను చేసింది
పరాయీకరణ కావ్యాన్ని
ఆధునిక విమోచన మంత్రంగా జపింప చేసింది
చోరకళతో పరాధీనత సౌఖ్య చిత్రకథలను
దృశ్యకావ్యాలుగా చూపించింది
తన తత్వంతో ప్రపంచ తత్వానికి పంచనామా జరిపించింది
తన రాజకీయ ఖడ్గంతో
ప్రత్యామ్నాయ రాజకీయాల తల తీసేసింది
తన పౌర చట్టాలతో
మానవతా పౌరసత్వాన్ని గుంజీలు తీయించింది
తన నావలను నాగుపాములుగా నడిపించి
ఖండాల ప్రాణవాయువును బందీ చేసింది
రైళ్లను కొండ చిలువలుగా కవాతుచేయించి
వర్ధమానతను భోంచేసింది
ప్రజా సైన్యును హైజాక్ చేసి
దాని బలంతో వర్తమానాన్ని ఆడిస్తున్నది
శ్రమారోగ్య జీవిత కాలాన్ని తగ్గించింది
గిడ్డంగుల్లో గింజలున్నా తిండికి కరువు తెచ్చిపెట్టింది
సంపన్నులకు విలాస స్వర్గాన్ని నిర్మించింది.
భూగోళం దాని జేబులో బొమ్మయింది
దానికి ఆర్ధత - సానుభూతి - సహకారం - మమకారం లేదు
స్పందించే గుండె లేనేలేదు
అది నేర్చిందొక్కటే
తన అధికార విద్యుత్ప్రవాహంతో
భూగోళాన్ని షార్టు సర్క్యూట్‌తో ముంచడం, మాడ్చడం
ప్రపంచానికి గుండెకోత పెట్టడం
అది నిండుగా బలంగా కనిపిస్తున్నా మేడిపండే

- వల్లభాపురం జనార్ధన

కొత్త పుస్తకాలు

హక్కుల న్యాయవాది పాక్షిక కథనం

మానవ హక్కుల కోసం పోరాటంలో మరీ ముఖ్యంగా ఎన్‌కౌంటర్ మరణాలను కోర్టులో సవాలు చేసి సర్కారుపై పోరాట్టంలో బాగా పరిచితుడైన ప్రముఖ న్యాయవాది కన్నబీరన్ ఆత్మకథ '24 గంటలు'. దాదాపు 500 పేజీలున్న ఈ పుస్తకం గతంలో ప్రజాతంత్ర పత్రికలో ధారావాహికంగా వచ్చింది. ఎన్.వేణుగోపాల్ అక్షరీకరించారు. కన్నబీరన్ క్రియాశీలత గురించి ప్రజా పక్షపాతం గురించి వివరాలు తెలుసుకుందామని ఆసక్తిగా చదివేవారికి పునరావృతులూ, ముందు వెనకలూ అడ్డం పడుతుంటాయి. ఆ సంగతి అలా వుంచి ఒక విధమైన పాక్షికత్వం కూడా వచ్చి పడింది. ఇందుకు వేణు అక్షరీకరణ కారణమా మరొకటా అనేది చెప్పడం కష్టం.

కన్నబీరన్ న్యాయవాదిగా తన జీవితం ఎలా ప్రారంభమైందో, ఎప్పుడు ప్రజల పక్షంలోకి మరలిందో చాలా వివరంగా రాశారు. రమిజాబీపై అత్యాచారం కేసు వంటివి పుస్తకం పొడుగునా వస్తూనే వుంటాయి. ఇదిగాక రాంనగర్ కుట్రకేసు, పార్వతీపురం కుట్ర కేసు, భూమయ్య కిష్టాగౌడ్‌ల ఉరిశిక్ష, గిరాయిపల్లి ఎన్‌కౌంటర్, శంకర్ గుహ నియోగి హత్య, కొయంబత్తూరు పేలుళ్ళు, గుజరాత్ మతకలహాలు, చుండూరు హత్యాకాండ వంటి సంచలనాత్మక సందర్భాలను ప్రస్తావించారు. వివిధ సందర్భాలలో తాను ఎలా కోర్టులలో పోరాడిందీ, పోలీసుల దొల్లతనాన్ని కట్టుకథలను పటాపంచలు చేసిందీ ఆయన చాలా వివరంగానే రాశారు. పోలీసుల రాజకీయ వైఖరులే గాక సమర్థత కూడా ప్రశ్నార్థకమేనని ఆయన రాసిన విషయాలు స్పష్టం చేస్తాయి. సత్యాన్ని దాచి వుంచేందుకు కూడా వారెప్పుడూ అతకని వాదనలపై ఆధారపడటం ఆశ్చర్యం కలిగించేంత విడ్డూరంగా ధ్వనిస్తుంది. కొన్ని కేసుల్లో కన్నబీరన్ చాలా సవాళ్లను కూడా ఎదుర్కొన్న తీరు అర్థమవుతుంది.



24 గంటలు
కె.జి. కన్నబిరాన్
ఆత్మకథాత్మక సామాజిక చిత్రం
ఎస్. వేణుగోపాల్
వెల : 200/-, పేజీలు : 492.
ప్రతులకు : దేవులపల్లి పబ్లికేషన్స్
12-162, విజయా గార్డెన్స్
బండ్లగూడ, నాగోల్,
హైదరాబాద్ - 500068.

మొదట్లో సిపిఐ నాయకులకు కాస్త దగ్గరగా వుండి ఒక హోల్‌టైమర్ అలవెన్సును విరాళంగా ఇస్తూ వచ్చిన కన్నబీరన్ ఎమర్జన్సీ తర్వాత అది మానేశాడట. అదెలా వున్నా వామపక్ష ఉద్యమాల పట్ల ఆయనకు పెద్ద గౌరవం లేదని అనేక తావుల్లో రాసిన దాన్నిబట్టి స్పష్టమవుతుంది. మర్చిపోవడమో లేక ప్రాధాన్యత లేదనుకోవడమో గాని. ఎమర్జన్సీ తర్వాత 1977లో నక్సలైట్లపై ఎన్‌కౌంటర్లకు వ్యతిరేకంగా సదస్సు నిర్వహించడంలోనూ భార్గవా కమీషన్‌ను నియమింపచేయడంలోనూ సిపిఎం నాయకులు నిర్వహించిన పాత్రకు నామకార్థంగా చెప్పి వదిలేశారు. కార్మికసంఘాలు కమ్యూనిస్టుల గురించి మాత్రం తీవ్ర భాషలో వ్యాఖ్యానాలు చేస్తారు. నక్సలైట్ల పట్ల వ్యాఖ్యలలో మాత్రం చాలా నిగ్రహం పాటిస్తారు. పోలీసులు నక్సలైట్లు ఎవరు హత్య చేసినా తప్పని అంటున్నా రచనలో ఎక్కడా వారి మారణహోమాలను పేర్కొన్న ఉదాహరణలు లేవు. హక్కుల పోరాటంలో బాలగోపాల్ తీసుకొచ్చిన కొత్త ప్రతిపాదనలను కూడా ఆయన తోసిపుచ్చారు.

ప్రగతిశీల న్యాయవాద సంప్రదాయం క్రమేణా క్షీణించిపోయిందనీ, చిన్నపరెడ్డి, కృష్ణయ్యర్ వంటి న్యాయమూర్తులు కూడా పెద్దగా చేసింది లేకపోగా మరింత నిబద్ధంగా పాలకుల తరపున వ్యవహించారని సూచనగా చెప్పే కన్నబీరన్ న్యాయ వ్యవస్థ వర్గ స్వభావాన్ని ఎక్కడా చెప్పకపోవడం గమనించదగ్గది. పేరు ప్రఖ్యాతుల కోసం కొందరు ఎన్‌కౌంటర్ కేసులు చేస్తున్నారన్నట్టు కూడా ఆరోపణ చేయడం చూస్తాం. ఇంకా దారుణం ఏమంటే గుజరాత్‌లో మత మారణకాండను ఏ విద్యార్థి సంఘం, కార్మిక సంఘం మేధావి బృందం ఖండించలేదట! ఒక్కరూ ముందుకు రాలేదట!! అంటే ఆయన దేశంలో ప్రగతిశీల లౌకిక శక్తుల వ్యక్తుల కార్యకలాపాలను అసలు పట్టించుకోవడం లేదని స్పష్టమవుతుంది. వాస్తవానికి మన సమాజం అంత గొడ్డుపోలేదు.

పుస్తకమంతా మనం ఇలా చేస్తాము, మనం అలా వ్యవహరిస్తాము అంటూ పాలకులకూ, పాలితులకూ తేడా లేకుండా కథనం నడుస్తుంది."నా దృష్టిలో సమాజాన్ని ఒక ప్రత్యేక పద్ధతిలో పరిశీలిస్తాను. సాధారణంగా పరిపాలనా విధానాలు రాజకీయాలు ఒక సరియైన అవగాహనకు తోడ్పడాలి.ఆ అవగాహన సమాజాన్ని పెంపొందించే విధంగా ముందుకు తీసుకుపోయే విధంగా ప్రతి ఒక్కరికీ న్యాయాన్ని అందజేసే విధంగా వుండాలి. అలా పోయినప్పుడు విప్లవంలో చాలా మటుకు హింస తగ్గుతుంది. పెద్ద ఎత్తున ప్రజాస్వామిక విలువలను ఏర్పరుస్తూ పోతే మానవ గౌరవం హోదా అనే భావనలు అందరి మనసులలో నెలకొంటే పెద్దగా హింస జరగదు అని నేననుకుంటాను" అని చెబుతారు. ఇలా విప్లవం అన్న మాట చాలా అస్పష్టంగా వాడుతుంటారు.. "మనం మార్క్సియన్ ఆలోచనలు ఎందుకు విఫలమయ్యాయో తీవ్రంగా ఆలోచించవలసి వుంది. అసలు మార్క్స్ ఆలోచనలు విఫలమయ్యాయా మనమే మార్క్సను విఫలం చేశామా అని ఆలోచించవలసి వుంది. .. ఏ పేరు పెట్టుకున్నా ఛాందసవాదం ప్రమాదకరమైంది. కమ్యూనిస్టు వ్యవస్థలో కూడా చాందసవాదం వల్లనే ఘర్షణలు చీలికలు వచ్చాయి. ప్రస్తుతం భవిష్యత్ తరాలు తీవ్రంగా శోధించ వలసిన ప్రశ్నలు ఇవేనని నేననుకుంటాను...." మళ్లీ ఆయనే అమెరికా న్యాయవ్యవస్థ గురించి మాత్రం పదే పదే గొప్పగా ఉటంకిస్తుంటారు. సామ్రాజ్యవాదం, అందులోనూ అమెరికా అంతర్జాతీయంగా అమెరికా నిర్వహిస్తున్న పెత్తందారీ దురాక్రమణ వ్యూహాలు, ఆ కారణంగా మనతో సహ వర్ధమాన దేశాలకు ఎదురవుతున్న సవాళ్లు వంటి ప్రస్తావనలు మృగ్యం. అమెరికా కోర్టు తీర్పులను ఆదర్శంగా పదే పదే ప్రస్తావించడం చూస్తాం.

కన్నబీరన్ జీవిత సహచరి వసంత ముందు మాటతో పుస్తకం మొదలవుతుంది. "...పొగడ్తలను పొగిడేవారిని దూరంగా వుంచుతూ వాటితో నేను కొట్టుకుపోకుండానే ఆయన మీద నా యిష్టాన్ని నిలుపుకోవడం ఆయన మెగా నాయకుడుగా తయారవకుండా సాధారణ మానవ లక్షణాలను నిలుపుకునేలా కాపాడటం ఆయన తన నుంచి తాను దూరం కాకుండా ఉంచటంలో నేను సహాయపడ్డాను" అని ఆమె రాసుకున్నారు. ఆయన ఆరాధనీయ విగ్రహంగా మారిన వ్యక్తి అనీ, లెజెండ్ అని కూడా మరో విధంగా అభివర్ణించారు. తాను బాబ్డ్ హెయిర్‌తో సిగరెట్టు తాగుతూ ఉండే అగ్రవర్ణ బూర్జువా ఫెమినిస్టు నని కూడా ఒకింత ప్రత్యేకంగానే రాసుకున్నారు. ఈ ఫెమినిస్టు సిద్ధాంత సంధాన కర్త చెప్పదలచుకున్న మరో విషయం 'ఆడవాళ్లు ఆయనను ఆరాధించే తీరు'! ఎంతోమంది యువతులు ఆయన కళ్లలోకి చూస్తూ సహాయం చేస్తామని అడుగుతుంటే ఆయన అంతా వసంత్ చూసుకోగలదని జవాబిచ్చేవారట! ఈ రాతలపై వ్యాఖ్యలు అవసరమా? మరో ముందుమాటగా రాసిన వరవరరావు కవితలోనూ ఎరుపు రూపంలో వున్నవారు కూడా మృత్యువులై కాటు వేయవచ్చునన్నట్టు రాశారు. బహుశా ఇవి మావోయిస్టులకే వర్తిస్తాయని ఆయన అనుకోకపోవడం గొప్ప విరోధాభాస. కమ్యూనిస్టు వ్యతిరేకతకు మారు పేరు, బిజెపి మాజీ కేంద్ర మంత్రి అయిన అరుణ్ శౌరి కితాబును అట్టవెనక వేసుకోవడం అక్షరాలా కొసమెరుపు.

మొత్తంపైన లోపాలెలా వున్నా కన్నబీరన్ వివిధ సందర్భాలలో ధైర్యంగానూ ప్రతిభావంతంగానూ చేసిన వాదనలు, జరిపిన పరిశోధనలు ఆకట్టుకుంటాయి. ప్రజాస్వామిక వాదులలో ఆయన పట్ల వున్న గౌరవప్రపత్తులను గమనంలో వుంచుకుని చూస్తేమాత్రం '24 గంటలు' నిరుత్సాహమే కలిగిస్తుంది.

- తెర



చైనాను అనుకరిద్దాం...

అభివృద్ధి సాధిద్దాం....

పశ్చిమ దేశాల నుంచి మనం అనేక అంశాలను అనుకరిస్తుంటాం. వాటిలో బట్టలు, అలవాట్లు, కేశాలంకరణ, గృహాలంకరణ, సంగీతం... వంటివెన్నో వుంటాయి. హార్డ్‌వేర్/సాఫ్ట్‌వేర్ అంశాలూ వుంటాయి. ఇటీవల ఎంసెట్ విద్యార్థులకు సెల్‌ఫోన్ ద్వారా జవాబులు చెప్పబోయిన వారిని చూశాం. యువత, మేధావులు తమ శక్తిసామర్థ్యాలను ఏవిధంగా దుర్వినియోగపరచజూస్తున్నారో కూడా దీన్ని బట్టే అర్థమౌతోంది. ఐటి నిష్ణాతులు ఇంటర్నెట్ ద్వారా మేధోసంపత్తులను కొల్లగొడుతున్న సంఘటనలు సాంకేతిక నిపుణులకు ప్రమాద సంకేతాలు పంపుతున్నాయి. మానవమేధస్సును దుర్వినియోగపరిస్తే ఎంతటి విపత్తులకు దారి తీస్తుందోనని వారు కలత చెందుతున్నారు. అయితే మన కాపీరాయుళ్లు తమ మేధస్సును ఉపాధి, వేతనాలు, జీవన ప్రమాణాలను పెంచేందుకు అనుకరించడంలో ఎలా విఫలమౌతున్నారో చెప్పడానికే ఇంత ఉపోద్ఘాతం ఇవ్వాల్సి వచ్చింది.

- పి.ఆర్.సుభాష్ చంద్రన్
గవర్నింగ్ బోర్డు సభ్యులు,
ఎడ్యుకేషనల్ కమ్యూనికేషన్ కన్సోర్టియమ్,
విశ్వవిద్యాలయ గ్రాంట్ల సంఘం.

ఇటీవల నా చైనా పర్యటనలో అనేక అంశాలను పరిశీలించాను. తమ లక్ష్యాన్ని చేరడానికి దాదాపు నూటాయాభై కోట్ల జనాభాతో ముందుకు నడుస్తున్న దేశం చైనా. తనను చైనాతో పోల్చుకోవడానికి అమెరికా కూడా ఒకటికి రెండుసార్లు ఆలోచించక తప్పదు. ఒక్కసారి చైనా వెళ్లి చూస్తే వాస్తవాలు తెలుస్తాయి. కానీ చైనా వృద్ధిని చూసి జీర్ణించుకోలేని కొన్ని పశ్చిమ దేశాలు మాత్రం కట్టుకథలు చెప్తూనే వున్నాయి.

షాంఘైలో దిగినప్పుడు మాకు గైడ్ ఆహ్వానం పలికింది. కరచాలనంతో పరిచయం చేసుకుంది. అక్కడ గైడ్ల పేర్లు (లిజా, స్మైలీ, వికీ, పీటర్, జానీ...) చాలా సింపుల్‌గా వున్నాయి. మన పేరు ఒకటి చూద్దాం. వీర వెంకట గంగ దుర్గా సుబ్రమణ్య వర ప్రసాద మూర్తి (వివిజిడిఎస్‌విపి

మూర్తి). సాధారణంగానే విదేశీ యాత్రికులకు పలకడానికి కష్టంగా వుండే పేరు. ఈ విషయంలో చైనా పర్యాటక శాఖవారు ఎంతో తెలివిగా నడుచుకుంటున్నారు. సందర్శకులకు సులువుగా వుండేట్టు తమ గైడ్లకు చిన్నచిన్న పేర్లు పెట్టారు. దీన్ని మనం అనుకరించవచ్చేమో?

చైనా ప్రభుత్వం అనుసరిస్తున్న 'ఒక బిడ్డ' విధాన ప్రభావం ఎలా వుందని గైడ్‌ని అడిగాను (ప్రయాణంలో వుండగా). "చైనాలో ఎవ్వరూ రెండవ బిడ్డను కనే సాహసం చేయరు. ఒకవేళ ఎవరైనా దాన్ని ఉల్లంఘిస్తే వారికి 'మంచి సత్కారమే' లభిస్తుంది. ప్రభుత్వ ఉద్యోగి అయితే ముందు అతని ఉద్యోగం ఊడుతుంది. తర్వాత ఇల్లు, రేషన్ కార్డు, ఆరోగ్య సౌకర్యాలు, బ్యాంకు రుణాలు... వంటి ప్రభుత్వ సౌకర్యాలు పోతాయి. అదే వ్యాపారవేత్త ఎవరైనా చేస్తే పదిలక్షల యువాన్ల జరిమానా కట్టాల్సి వుంటుంది" అని చెప్పిందామె.

మా మిత్రబృందాన్ని నిజంగా కదిలించిన ఒక ఆసక్తికరమైన సంఘటన గురించి తప్పక చెప్పాలి. ఎందుకంటే చైనీయుల అసలుసిసలు దేశభక్తిని అర్థం చేసుకోవడానికి ఇది ఉపయోగపడుతుంది. మనలో లోపించిన జాతీయ భావనను అలవర్చుకోవడానికి ప్రతి ఒక్క భారతీయుడు ప్రయత్నించాల్సి వుందనిపించింది.

మేం మంచి స్టార్ హోటల్‌లో దిగాం. అయితే అక్కడ ఎ.సి ఆపేశారు. అది ఏప్రిల్ ప్రారంభం. బయట వాతావరణం చాలా చల్లగా వుంది. అయినప్పటికీ, హోటల్లో డబ్బు కడుతున్నాం కాబట్టి ఎ.సి వేయాలి. అది మా హక్కు అన్నట్టు ఫిర్యాదు చేశాం. రిసెప్షనిస్టు నవ్వుతూ, "సార్, బయట 16 డిగ్రీల ఉష్ణోగ్రత వుంది. హోటల్ లోపల కూడా అంతేకదా. ఎ.సి చేసే పనిని ప్రకృతి చేస్తున్నప్పుడు ఎ.సి వేయాల్సిన అవసరమేముంది? మీకు వేణ్ణీళ్లు ఏర్పాటు చేశాం. ఇప్పుడు మనం కరెంటు వృధా చేయడమెందుకు? ఎక్స్‌పో 2010 సన్నాహాలకు చాలా కరెంటు అవసరమని మీకు తెలుసా? ఒక్క ఆతిథ్య రంగాన్నే కాదు! షాంఘై నగరవాసులను కూడా ఎ.సిలు వాడొద్దని ఉత్తర్వులు వచ్చాయి. జనరేటర్ కూడా వాడకూడదు. ప్రభుత్వ మార్గదర్శకాలను ఉల్లంఘిస్తే పర్యవసానాలు ఎలా వుంటాయో వారికి తెల్సు" అంది. ఆమె ప్రయివేటు ఉద్యోగిని అయినప్పటికి తనే ప్రభుత్వాన్ని నడిపితే ఎలా వుంటుందన్నట్టు చెప్పింది. ఇలాంటి ఉత్తర్వులను ఆంధ్రప్రదేశ్‌లో జారీ చేయడం సాధ్యమేనా? అందాకా ఎందుకు? అతి త్వరలో జరగనున్న కామన్‌వెల్త్ క్రీడలను దృష్టిలో పెట్టుకుని ప్రధాని మన్మోహన్ సింగ్ అయినా అలాంటి ఉత్తర్వు ఇస్తారని నేననుకోవడంలేదు. చైనీయుల జాతీయ స్ఫూర్తిని మనం అనుకరించవచ్చేమో?

ఇదే కాదు. దాదాపు 150 కోట్ల జనాభా వున్నప్పటికీ చైనాలో ఎన్నడూ ఆహార సంక్షోభం రాలేదు. మేం సందర్శించిన నాలుగు రాష్ట్రాల్లో (షాంఘై, జియాంగ్, కులిన్, పెకింగ్) ఒక్క భిక్షగాడు కూడా కనిపించలేదు. ప్రజాపంపిణీవ్యవస్థను ప్రభుత్వం విజయవంతంగా అమలుచేయడం వల్లే ఇది సాధ్యమైంది. దీన్ని మనం అనుకరించగలమా?

మనది సంస్కృతి ఎంతో గొప్పదని గొంతు చించుకుని మరీ చెప్తుంటాం. కానీ ఆచరణలో అంతంతమాత్రంగానే కనిపిస్తుంది. ఎక్కడపడితే అక్కడ రోడ్లు దాటటం, హెల్మెట్లు లేకుండా ప్రయాణించడం... ఇదీ మన సంస్కృతి. వాహ్ హైద్రాబాద్! ఆఖరుకు బెంజ్/బిఎండబ్ల్యు కారు నడిపే పెద్దమనిషి కూడా తలుపు తెరుచుకుని రోడ్లమీద ఎక్కడపడితే అక్కడ పాన్ ఊసేస్తుంటాడు. బహుశా ప్రతిరోజూ నగరంలో 2 లక్షల లీటర్ల పాన్ ఊసేస్తుంటారని నా అంచనా. బహిరంగ ప్రదేశాల్లో సిగరెట్ తాగడం, కిటికీల్లోంచి చెత్త వేయడం, సందులూగొందుల్లో మూత్రం పోయడం మామూలే. చైనాలో ఏ ఒక్క నగరంలో కూడా .... చిన్నదైనా, పెద్దదైనా ఏ వీధిలోనూ

ఎలాంటి చెత్తాచెదారం మనకు కనిపించదు. పడకగదంతా శుభ్రంగా, పూలతోటంత అందంగా అక్కడి వీధులు వుంటాయి. పబ్లిక్ టాయిలెట్లు కూడా పూజగదంత శుభ్రంగా వుంటాయి. వ్యక్తిగతంగానూ, సమాజపరంగానూ పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన జీవనవిధానం అనేది వారికి బాగా అలవాటైపోయింది. దీన్ని మనం అనుసరించొచ్చుగా?

మరో పదేళ్లలో ఔట్‌సోర్సింగ్‌లో భారత్ ముందుపీఠిన నిలుస్తుందని మన ఐటి వ్యాపారవేత్తలు భావిస్తున్నారు. ఆంగ్లభాష మీద వున్న పట్టుతో మనం ఆ రంగంలో బాగా ముందున్నాం. ఆసియా దేశాల్లో పోటీదారులు లేకపోవడంతో మనకు మంచి ఆదాయం కూడా వస్తోంది. ఇది మరి కొన్ని సంవత్సరాలు మాత్రమే సాధ్యమౌతుందేమో! ఎందుకంటే చైనా ప్రత్యేక శ్రద్ధతో తమ వారికి ఆంగ్లం నేర్పుతోంది. అంతేకాదు! చైనా, దక్షిణ కొరియా దేశాలు నైట్ క్లబ్బులు నడుపుతున్నాయి. కానీ ఇవి తాగి తందనాలాడ్డానికి కాదు. ఇంగ్లీషు నేర్చుకోవడానికి, మాట్లాడ్డానికి. అదే నెరవేరితే మనకు ఔట్ సోర్సింగ్‌లో భారీ పోటీ ఏర్పడవచ్చు. ఈ విషయం మనం అనుసరించగలమా?

చైనాలో ప్రతిదీ 'క్రమశిక్షణ' అన్న ఒకే ఒక్క మంత్రంతో నడుస్తుంటుంది. ఈ విధమైన జీవనానికి చైనా ప్రజలు ఎలా అలవాటుపడ్డారని నేను ఓ చైనీస్ మిత్రుణ్ణి అడిగాను. "ప్రకృతి తన నియమాలకు విరుద్ధంగా నడుస్తుందా? సూర్యుడు ఏదైనా సాకు చూపి ఆలస్యంగా ఉదయిస్తాడా? లేదే. ప్రకృతిలో భాగమైన మేం కూడా క్రమశిక్షణతో నడవడంలో ప్రత్యేకమైన కారణమేం లేదు. భిక్షమెత్తడం, అత్యాచారం చేయడం, ప్రభుత్వాన్ని మోసం చేయడం, నిబంధనలను ఉల్లంఘించడం, తోటి పౌరులకు అసౌకర్యం కలిగించడాన్ని స్వేచ్ఛ అంటే దేశాన్ని కలుషితం చేసే అలాంటి స్వేచ్ఛ మాకు అవసరం లేదు. క్రమశిక్షణ అనేది కఠినంగా అమలుచేస్తేనే అలవడుతుంది. అక్కడక్కడ చిన్న పొరపాట్లున్నా మొత్తమ్మీద ప్రజలు చక్కగా స్వీకరిస్తున్నారు. ప్రజల సహకారం లేకుండా మా దేశ జిడిపి రెండంకెలకు చేరుకునేదే కాదు" అన్నాడు.



ఇప్పుడు మీకొక అనుమానం కలగొచ్చు. ఇది ఊహాజనిత రాజ్యమా? అని. కానే కాదు. కొన్ని సమస్యాత్మక అంశాలు కూడా వున్నాయి (కొంతమంది పాఠకులకు ఇది చదవడం సంతోషంగా వుండొచ్చు). మార్కెట్లో ఏ బ్రాండ్ వస్తువుకైనా సరే నకిలీ వస్తువు లభిస్తుంది. ఏది అసలు? ఏది నకిలీ? అనేది తేల్చి చెప్పడం చాలా కష్టం. పెకింగ్‌లో షాపింగ్‌కెళ్లాం. అక్కడ సేల్స్ గరల్స్/బోయ్స్‌కు ఇంగ్లీషురాదు. మరి అటువంటప్పుడు వ్యాపారం ఎలా చేస్తారు? అంటే వ్యాపార కళ అంతా అక్కడేవుంది. ఏదైనా ఒక వస్తువు తీసుకొని ధర అడిగితే కాలిక్యులేటర్ సాయంతో ధర చూపెడ్తారు. నేను ఐపాడ్ ధర అడిగాను. సేల్స్ గరల్ బటన్ నొక్కగానే 500 డాలర్లు అని ప్రత్యక్షమైంది కాలిక్యులేటర్‌మీద. ధర బాగా వుందనుకుంటూ పక్క షాపుకెళ్లబోయాం. వెంటనే ఆమె " మీరు మా స్నేహితులు. మీ దేశస్థులను మేం ప్రేమిస్తాం. మీకోసం ప్రత్యేకంగా చెప్పిన ధర (అన్ని షాపుల్లోనూ ఇదే వినిపిస్తుంది). మీరెంతకు అడుగుతారో చెప్పండి" అందామె. నేను కాలిక్యులేటర్ మీట నొక్కి 50 డాలర్లు అన్నాను (సిగ్గేముంది? 500 డాలర్లనుంచి 50 డాలర్లుకు వచ్చాం). అలా కాసేపు డ్రామా నడిచింది. చివరకు ఆమె 60 డాలర్లకు ఇచ్చింది. కాకపోతే ఆ ఐపాడ్ ఎన్నడూ పనిచేయలేదనుకోండి. అది మరో కథ.

ఇంత దోపిడీని ప్రభుత్వం ఎలా చూస్తూ ఊరుకుంటోందని చైనా స్థానిక అధికారిని అడిగితే...అయన సింపుల్‌గా..."అలాంటి వ్యాపారాన్ని మీరెందుకు ప్రోత్సహిస్తున్నారు? కొనకండి...అదే ఆగిపోతుంది" అన్నాడు.

అక్కడక్కడా అప్పుడప్పుడు కొన్ని పొరపాట్లు జరిగినా చైనా పట్టుదలతో తన లక్ష్యం వైపు దూసుకెళుతోంది. ★

క్రైమ్ కథ

వీడియో

ఆరోజు తారకేశ్వర్ సెంట్రల్ జైలు నుంచి విడుదలయ్యాడు. జైలు బయటికి వచ్చాడు. ఆగి ఉన్న పాత జీపు స్టార్టయ్యింది. రోడ్డుమీద నడుస్తున్న తారకేశ్వర్ పక్కనే ఆగింది. "హలో తారకేశ్వర్ వచ్చి నాపక్కసీటులో కూర్చో" అని డ్రయివర్ నవ్వుతూ చెప్పాడు.

జీపులో కూర్చున్నాక "ఎవర్నువ్ తెలిసినట్టే పిలుస్తున్నావు. ఇది వరలో నాకు పరిచయంలేదు?" అడిగాడు.

"నేను బాబుల్ మనిషిని. నిన్ను తనే తీసుకురమ్మన్నాడు. నీతో ఏదో పని పడింది"

"ఛ ఆపేయ్ ముఠావాళ్లతో నాకేంపని? నేను రాను. నేను నేరాలు చేసి జీవించేవాడిలా కన్పిస్తున్నానా?"

"అన్నా! నాకోసం రావాలి. తీసుకురాకుంటే నాకు నెత్తురు వచ్చేలా కొడతాడు. వాడివద్ద ఇరుక్కున్నాను" కళ్ల నీళ్లు తిప్పాడు. జీపు నాలుగువీధులు తిరిగేసి పాత సామాన్లు కొనే చోటికి చేరింది.

అక్కడ బాబుల్ ఎదురొచ్చి "తారకేశ్వర్ రావయ్యా! నీకు జైల్లో ఏసాయం చేయలేకపోతిని. నీభార్యబిడ్డల్ని ఆదుకున్నాను. ఇంటికి పోగానే వారే చెబుతారు. నెలసరి రంచన్‌గా చెల్లించాను" చెప్పి చేయి చాచాడు.

"నువ్వు ముక్తార్ కదా! బాబుల్ ఏమిటి?"

""గూండాలకు దేవుడుకున్నట్టే నామాలు బోలెడుంటాయి. అది సరే విడుదలయ్యావు. ఇక ఏంచేయాలనుకుంటున్నావు?" అడిగాడు.

"ఛీ! నా కర్మ కాలిపోయి ఏదో హత్య చేసాను. ఇప్పుడు నేను గుట్టుగా బతకాలనుకుంటు న్నాను. నన్ను మరి పిలవకు" చెప్పి వెనుదిరగబోయాడు.

"ఏయ్ ఆగు! ఏంటి నీతిగా బతుకుతావా? ఎలా నువ్వు చంపింది ఎవర్ననుకుంటున్నావు? ఒక గూండాను కిరాతకంగా రాయితో కొట్టి చంపావు. వాడి మనుష్యులు నీకోసం వెతుకుతున్నారు. నానీడ ఉన్నందున నీ భార్యాపిల్లలను ఏం చేయలేకపోయారు. నా అండ లేకుంటే నువ్వే బతకవు. సెంట్రల్ జైలు ఆవరణలో నా జీపు పెట్టాక వారు తోకలు ముడిచారు. లేకుంటే జైలు లోంచి రాగానే ఖతమ్ చేసేవారే"

తారకేశ్వర్ వెనుదిరిగి బాబుల్ పక్కనే ఉన్న కుర్చీలో కూర్చుని తల పట్టుకున్నాడు. "ఇలా ఉండాలి. వెంటనే నీలో చేంజ్ చూశాను. ఓకే. నీకు తోడుగా ముగ్గురు గూండాలను ఇస్తాను. కొన్నాళ్లు జాగ్రత్తగా ఉండు. ఏదైనా పనిపడితే నీకు చెబుతా! ఒక మర్డర్ ప్లాన్ చేస్తున్నాం. నీవు గురిచూసి రాయి విసరడంలో జమ్‌వి. మొదట

అలానే చంపావు కదా. ఇప్పుడూ అదే తరహా మర్డర్ అన్నమాట" భుజం తట్టి చెప్పాడు.

తారకేశ్వర్ తన వెంట ముగ్గురు గూండాలు రాగా జీపు ఎక్కి తన ఇంటికి బయల్దేరాడు. పాతపెంకిటిల్లు ముందు జీపు ఆపించి గూండాలను బయటే పెట్టేసి లోపలకి వెళ్లాడు. భార్య చెప్పకనే చెప్పింది. "దాదా నాకు ఏలోటు చేయకుండా నెలసరి ఇచ్చేశాడు. దాదా ఇంటికి వచ్చిపోవడం తల తీసినట్టయ్యేది. ఇక ఈగూండాలు, ఈనెత్తురు కూడు మనకివద్దు" అని భోరుమంది. తారకేశ్వర్ ఆలోచనలో పడ్డాడు.

రాత్రి పడుకున్న తారకేశ్వర్ ఇంటి ముంగిట్లో నలుగురు గూండాలలో ఒకడు కాపలాగా జేబులో రివాల్వర్ పెట్టుకుని తిరుగాడాడు. అర్ధరాత్రి మెలుకువ వచ్చిన తారకేశ్వర్ గతాన్ని ఆలోచించాడు. తాను రాయితో కొట్టిపారిపోతే గూండా ఒకడు మరణించాడు. మూడేళ్ల జైలుశిక్ష అనుభవించాడు. రాయితో కొడితే ఎలా చచ్చాడు. కొట్టి పారిపోయాక దెబ్బ తిన్న గూండాను బాబుల్ రాళ్లతో కొట్టి చంపేసి ఆ నేరం తన మీదకు నెట్టి తప్పించుకున్నాడు. ఆకారణంగా జైలు శిక్ష అనుభవించాడు. ఇప్పుడు మరో ఖూనీ కిరాయికి ఒప్పించే ప్రయత్నంలో ఉన్నాడు. తనను మళ్లీ హంతకుడ్ని చేసి జైల్లో నెట్టించాలని చూస్తున్నాడు' తలచుకుని దిగులుగా కిటికీ వద్దకు చేరాడు.

బాబుల్‌కు కాల్ చేసి "రాయితోకొట్టి మళ్లీ ఎవరిని చంపాలి" అడిగాడు.

బాబూల్ నవ్వి "నువ్వు లోగడ ఒక గూండాను ఎందుకు చంపావు? నీవుంటున్న పాతింటిని వాడు స్వంతం చేసుకోవాలనుకున్నాడు నావద్దకు వచ్చావు. ఇద్దరిని పిలిచి పంచాయితీ పెట్టానో లేదో వాడు నిన్ను నాముందే చావగొట్టాడు. నీవు దొరికిన రాయితో వాడి తల మీద కొట్టావు. తల పగిలి నేల మీదపడ్డాడు. నీవు పారిపోయావు. ఆ తర్వాత వాడు చచ్చాడు. ఇప్పుడు నీవు ఆ గూండా తమ్ముడిని రాయితో చచ్చేట్టుకొట్టాలి" అని కోరాడు.

"ఎవరు భూపాలా. వాడు నాకు శత్రువు కాడే."

"నాకు శత్రువు వాడు. మనకి అందనంత దూరంగా సాగిపోయాడు. వాడు మన నేరాల వృత్తిలో ఉంటే మనకి పని దొరకదు. అందుకే నీవు రాయితో తలపగిలేలా కొట్టి చంపేయాలి. రాయితో గురి చూసి ఆయుపట్టుమీద నీవు కొట్టగలవు. వాడు రేపు నావద్దకు వస్తున్నాడు. నీవు నావద్ద ఉంటే నిన్ను చూడగానే వాడి అన్న గుర్తుకువచ్చి నీమీద వాడు దాడిచేస్తాడు. నీపని నీవు కానిచ్చేయడమే" ప్లాన్ వివరించాడు.

కిరాయికి ఎవడికో ఒప్పుకుని తనతో ఆపని చేయించాలను కుంటున్న బాబుల్ పని పట్టాలని నిర్ణయానికి వచ్చాడు తారకేశ్వర్. మరుసటిరోజు తారకేశ్వర్ టీతాగుతూ బాబుల్ పక్కనే కూర్చుని ఉన్నాడు. అప్పుడు ఒంటరిగా మోటార్‌బైక్ మీద వచ్చాడు గూండా భూపాల్. నా అన్నను చంపినోడు నీపంచన చేరి బతికేయాలనుకుంటు న్నాడు. అని రివాల్వర్ తీసేసరికి తారకేశ్వర్ నేలమీద ఒంగి రాయి అందుకుని ఫట్‌మని కొట్టాడు. మై మర్ గయారే అని అరుస్తూ నేలమీద పడ్డాడు భూపాల్. తల పగిలి రక్తం కారింది. రివాల్వర్ చేతిలో జారింది. బాబుల్ సైగచేసాడు పారిపో అని తారకేశ్వర్ పారిపోయాడు. బాబుల్ గ్లవుజ్ చేతితో అదే రాయి అందుకుని భూపాల్ తల నుజ్జు చేసేసి పోలీసులకు ఫోన్‌చేసి చెప్పాడు. వెంటనే పోలీస్‌వ్యాన్ దూసుకువచ్చింది. "సార్ నిన్ననే వచ్చిన హంతకుడు స్టోన్‌కిల్లర్ తారకేశ్వర్ ఇవాళ రాయితో మరో హత్య చేసాడని చెప్పాడు.

పోలీసులు సన్నగా నవ్వి అక్కడే చెట్టుకు ఉన్న వీడియో కెమెరాను కిందకి తెచ్చి అక్కడే వ్యూ చూసి బాబుల్‌ను అరెస్టు చేసి వ్యాన్ ఎక్కించారు. బాబుల్‌కి అయోమయంగా ఉంది.

"ఇప్పుడే తారకేశ్వర్ ఫోన్‌లో చెప్పాడు. బాబుల్ హత్య చేయడం కళ్లారా చూద్దురుగాని అని. ఎలా? అంటే చెట్టుకు వీడియో కెమెరా బిగించాను. తీసి చూడండని చెప్పాడు" అన్నారు పోలీసులు.

ఆ మాటలకు బాబుల్ అవాక్కయ్యాడు.

- యర్నాగుల సుధాకరరావు

చిటపట చినుకుల్లో వేడివేడిగా...

ఫ్రాంకీస్

పెద్ద పెద్ద మాల్స్‌లో కనీసం వందనోటివ్వందే రాని ఫ్రాంకీస్ పిల్లలకు భలే ఇష్టం. రుచికూడా బావుంటుంది మరి! అంత ఖర్చుపెట్టే బదులు వాటిని మనమే ఇంట్లో తయారు చేసుకుంటే... అద్భుతం కదా! పైగా స్వయంగా చేసిచ్చామని, మా అమ్మకు ఇవి కూడా వచ్చని అటు పిల్లలనుంచీ, ఖర్చు తగ్గించినందుకు ఇటు శ్రీవారినుండీ బోలెడన్ని మార్కులు కొట్టేయొచ్చు. మరి అవెలా చేసుకోవాలో చూసి కాదు కాదు చదివి చేసేద్దామా!

ఫ్రాంకీస్ తయారుచేయడం ఏమంత బ్రహ్మ విద్య కాదు. దానికి అట్టే సమయం కూడా పట్టదు.

కావలసిన వస్తువులు

చపాతీలు - 4, గుడ్లు - 4
స్వీట్‌కార్న్ - 1, ఉల్లిపాయలు - 2
టమాటా సాస్ - 1 కప్పు

తయారుచేసే విధానం

ముందు చపాతీలు సిద్ధం చేసుకోవాలి. అలాగే బాండీలో నూనె వేసి స్వీట్‌కార్న్ మగ్గబెట్టాలి. ఇందుకు ఒక్క నిముషం చాలు! తరువాత ఉల్లిపాయలు, ఉప్పు, మిరియాలపొడి వేయాలి. తరువాత దాన్ని పక్కనపెట్టాలి. పెనంపై ఆమ్లెట్‌వేసి వేయగానే చపాతీ దానిమీద వేయాలి. అంటే ఆమ్లెట్ చపాతీకి అంటుకుపోతుంది. అలా అన్నీ రెడీ చేసుకోవాలి.

చపాతీ ప్లస్ ఆమ్లెట్‌మీద టమాటాసాస్ పరచాలి. తర్వాత స్వీట్‌కార్న్ మిశ్రమాన్ని పరిచి రోల్స్‌లా చుట్టుకుంటే చాలు! నోరూరించే ఫ్రాంకీస్ సిద్ధమైపోయినట్లే! మీ మీ ఇష్టాలను బట్టి లోపలి మిశ్రమం మార్చుకోవచ్చు. ఉదాహరణకు మిక్స్‌డ్ వెజిటబుల్ సలాడ్ లేదా కర్రీ, చికెన్ కర్రీ లాంటివి! ఇవి చేసి పిల్లలకివ్వండి. క్షణాల్లో ప్లేటు ఖాళీ అవ్వకుంటే అప్పుడడగండి!

తిరంగా హల్వా

కావలసిన వస్తువులు

సొరకాయ తురుము - 1 కప్పు
కేరట్ తురుము - 1 కప్పు,
బీట్‌రూట్ తురుము - 1 కప్పు
నెయ్యి - పావుకేజీ (మూడింటికి)
పాలు - పావులీటర్ (మూడింటికి)
పంచదార - అరకేజీ (మూడింటికి)
డ్రై ఫ్రూట్స్ - సరిపడా

తయారుచేసే విధానం

సొరకాయ, కేరెట్, బీట్‌రూట్ వేరువేరుగా హల్వా చేసుకోవాలి. ఇందుకు ముందు డ్రై ఫ్రూట్స్‌ను చిన్న చిన్న ముక్కలుగా వేయించుకుని పక్కనుంచుకోవాలి. సొరకాయ, కేరెట్, బీట్‌రూట్‌లను తురుముకోవాలి. ఆ తరుములను నేతిలో వేయించి, తర్వాత అందులో పాలు పొయ్యాలి. అది పాలల్లో వుడికిన తరువాత పంచదార వేయాలి. ఆ మిశ్రమం దగ్గర పడ్డాక డ్రై ఫ్రూట్ ముక్కలు వేసి పక్కనుంచుకోవాలి. కొన్ని డ్రై ఫ్రూట్స్ ముక్కలు పక్కన పెట్టుకోవాలి. ఒక గ్లాస్ బౌల్ తీసుకుని పొరలు పొరలుగా మూడు హల్వాలను పరవాలి. చివరగా మిగుల్చుకున్న డ్రై ఫ్రూట్ ముక్కలతో అలంకరించుకోవాలి. చూపులకు ఇంపుగా, నోరూరించేలా వుండే తిరంగా హల్వా చేయడానికి సమయమెంతో పట్టదు. అలాగే కొత్తగా బడికెళ్లి తిరిగొచ్చే పిల్లలు దాన్ని ఖాళీ చేయడానికీ పెద్ద సమయం పట్టదు.

వెజిటబుల్ మంచూరియా

కావలసిన వస్తువులు

కేరెట్ తురుము - 1 కప్పు
బీన్స్ ముక్కలు - 1 కప్పు
కేప్సికమ్ ముక్కలు- 1 కప్పు
కేలిఫ్లవర్ ముక్కలు- 1 కప్పు
మైదా - 1 కప్పు
ఉప్పు - తగినంత
సోయా సాస్ - 1 టీ స్పూన్లు
టమాటా సాస్ - 2 టేబుల్ స్పూన్లు
నూనె - వేయించడానికి సరిపడా
అజినమోటో - చిటికెడు
ఫుడ్ కలర్ - చిటికెడు
వెల్లుల్లి - 4, పచ్చిమిర్చి - 4
ఉల్లికాడలు - 1 కట్ట
కార్న్‌ఫ్లోర్ - 1 టేబుల్ స్పూన్
పంచదార - 1 టీ స్పూన్
ఆరెంజ్ ఫుడ్ కలర్ - చిటికెడు

తయారుచేసే విధానం

బీన్స్, కేప్సికమ్, కేలిఫ్లవర్ చిన్నగా తరుక్కోవాలి. కేరెట్ తురుముకోవాలి. ఇవన్నీ మైదా, కార్న్‌ఫ్లోర్, ఉప్పుతో కలిపి ముద్ద చేసుకోవాలి. దీన్ని చిన్న చిన్న గోళీల్లా చేసుకోవాలి. నూనె కాగాక ఆ ఉండలను బంగారురంగు వచ్చేవరకూ వేయించాలి. తరువాత బాండీలో కొద్దిగా నూనెవేసి అందులో కత్తిరించిన వెల్లుల్లి, పచ్చిమిర్చి వేయాలి. అవి వేగాక కొద్దిగా నీటిలో కార్న్‌ఫ్లోర్ కలిపి బాండీలో వేయాలి. అందులోనే టమాటా సాస్, సోయా సాస్, కొద్దిగా పంచదార, ఆరెంజ్ ఫుడ్ కలర్ కలపాలి. నీరు మరుగుతుండగా వేయించిన వుండలు వేయాలి. మిశ్రమం ముక్కలకు అంటుకుని చిక్కబడ్డాక పైన సన్నగా తరిగిన ఉల్లికాడలు జల్లాలి. అంతే! కమ్మనైన వెజిటబుల్ మంచూరియా రెడీ! అందమైన సాయంకాలం, బైట చిరుజల్లులు పడుతుండగా ఇలాంటి స్నాక్స్ తింటే ఆ అనుభూతే వేరు! కావాలంటే ప్రయత్నించి కాదనండి చూద్దాం!

ట్రై కలర్ బజ్జీ

కావలసిన వస్తువులు

బ్రెడ్ - 5, పచ్చిమిర్చి - 10
కొత్తిమీర - 2 కట్టలు, ఉప్పు - తగినంత
జామ్ - 2 టేబుల్ స్పూన్లు
సెనగపిండి - 1 కప్పు, కారం - 1 టీస్పూన్
వరిపిండి - 1 టేబుల్ స్పూను
నూనె - వేయించడానికి తగినంత
టమాటా సాస్ - నంజుకోడానికి

తయారుచేసే విధానం

బ్రెడ్ నాలుగంచులూ కత్తిరించాలి. వాటిని మధ్యకు కోసుకుంటే త్రిభుజాకృతిలో రెడీ అవుతాయి. పచ్చిమిర్చి, కొత్తిమీర ఉప్పు వేసి ముద్దగా నూరుకోవాలి. బ్రెడ్‌మీద పచ్చి మిర్చి ముద్ద పరిచి మరో బ్రెడ్ ముక్క పెట్టాలి. దానిమీద జామ్ రాయాలి. దానిమీద మరో బ్రెడ్ పెట్టాలి.

సెనగపిండి, కొద్దిగా వరిపిండి, ఉప్పు, కారం బజ్జీలపిండిలా కలుపుకోవాలి. పైన సిద్ధంచేసుకున్న బ్రెడ్‌ను పిండిలో ముంచి కాగుతున్న నూనెలో బజ్జీలుగా వేసుకోవాలి. అవి బంగారు రంగు వచ్చేదాకా వేయించుకోవాలి. తరువాత టిష్యూ పేపర్‌మీద వేస్తే అదనంగా పీల్చుకున్న నూనెంతా పీల్చేసుకుంటుంది. తయారైన బజ్జీలను మధ్యకు కోస్తే మూడు రంగుల్లో ముచ్చటగా సిద్ధమవుతాయి. వీటికి జోడుగా టమాటా సాస్ వుంటే పిల్లలు లాగించేయడానికి ఈ వర్షాకాలంలో వేడివేడి స్నాక్ రెడీ!

- కె.అరుణ


ఫ్రాంకీస్

తిరంగా హల్వా


వెజిటబుల్ మంచూరియా


ట్రై కలర్ బజ్జీ



నాయక రాజుల కాలంనాటిది మధుర మీనాక్షి ఆలయ నిర్మాణం. ఆకాశాన్ని తాకుతున్నాయా అనిపించే ఆలయ గోపురాలు, ద్వారాలు సందర్శకులను ముగ్ధులను చేస్తాయి. దాదాపు కొన్ని వందల శిల్పాలతో కనువిందు చేస్తుంది ఈ ఆలయం. 16వ శతాబ్దం నాటి వెయ్యి స్తంభాల గది నాటి శిల్పకళాసౌందర్యాన్ని తెలియజేస్తుంది. సందర్శకులు సేద తీరేందుకు వీలుగా విశాలమైన వసారాలతో ప్రశాంతమైన వాతావరణం కలిగిన ఆ సుందర ఆలయ విశేషాలు చూద్దామా...

మీనాక్షి ఆలయం

తంజావూరు, గంగైకొండ చోళపురములలోని గొప్ప బృహదీశ్వరాలయాలు చోళుల కాలం నాటి ఎత్తైన ఆలయాలకు చిహ్నాలుగా ఉన్నాయి. వీటిని 11వ శతాబ్దంలో అభివృద్ధి చేశారు. శిఖరం, మండపమే కాకుండా ఎత్తైన గోపురాలు, ఆలయ ద్వారాలను కూడా వారు నిర్మించారు. దక్షిణ భారతదేశంలో ఇవి పెద్ద ఆలయాలకు నమూనాగా నిలిచాయి. తరువాత శతాబ్దాల్లోని వారు కూడా వీటినే అనుసరించారు. ఆ సమయంలోనే సాంస్కృతిక, సామాజిక కార్యక్రమాలకు ఆలయాలు వేదికలుగా విస్తృతమయ్యాయి. తంజావూరు ఆలయంలోని చిహ్నాలు రాజులు అసంఖ్యాకమైన నిధులను, బహుమతులను ఇచ్చినట్లు తెలుపుతాయి. వాటితో ప్రతిరోజూ దేవాలయాల్లో జరిగే వేడుకల్లో పాల్గొనే 400 మంది నృత్యకారులకు, సంగీతకళాకారులకు, ఇతరులకు ఇళ్లను నిర్మించారు. ఈ విధంగా క్రమంగా సామాజిక జీవితంలో దేవాలయాల పాత్ర విస్తృతమైంది.

హంపిని రాజధానిగా చేసుకుని (నేటి కర్ణాటకలో)పరిపాలన కొనసాగించిన విజయనగర రాజులు ఈ ఆలయాలను మరింత అభివృద్ధి పరిచారు. 16వ శతాబ్దంలో వారు అక్కడే మరికొన్ని ఆలయాలను తమ నిర్మాణ శైలిలో నిర్మించారు. ఆలయాల మీద ఉన్న శిఖరాల కంటే ఆలయ ద్వారాల దగ్గరి శిఖరాల ఎత్తును మరింతగా పెంచారు. అవి వారి సామ్రాజ్య వైభవాన్ని తెలుపుతాయి. భక్తులు ఎక్కువ సంఖ్యలో వచ్చినా ఇబ్బంది లేకుండా ఉండేందుకు ఆలయ ఆవరణను పెంచారు. ఆలయ ఆవరణలోని స్తంభాల మీద చెక్కిన విగ్రహాల్లో వారి రాజ్య అధికారం కళ్లకు కట్టినట్లు కనిపిస్తుంది.

చిదంబరం శివాలయం

చిదంబరం శివాలయంలో శివుడు నటరాజ రూపంలో విశ్వతాండవం చేశాడని నమ్ముతారు. అందుకే తమిళనాడులో అపూర్వ భక్తిశ్రద్ధలతో పూజలు జరిపే ఆలయాలలో ఇది ఒకటిగా ఉంది. శివుని నృత్యం కళ్లారా చూసినప్పుడు కలిగిన పరమానందాన్ని తమిళ రుషులు భక్తి గీతాల రూపంలో 'తేవారం' రాశారు. చిదంబరం ఆలయంలోని ప్రాచీన భాగాలు చోళుల కాలం నాటివి.

ఎత్తైన నిర్మాణం

శ్రీరంగంలోని రంగనాథస్వామి ఆలయంలో 73 మీటర్ల ఎత్తు గోపురముంది. భారతదేశంలోని ఎత్తైన ఆధ్యాత్మిక నిర్మాణాలలో ఒకటి. చోళులు నటరాజును తమ కులదైవంగా కొలిచేవారు. అందుకే చోళ రాజుల్లో చాలా మందికి పట్టాభిషేకం ఈ ఆలయంలోనే జరిగింది. వారి కాలంలోనే ఈ ఆలయ గర్భగుడి పైకప్పుకు బంగారం పూత పూశారు. 11వ శతాబ్దంలో తంజావూరులోని బృహదీశ్వర ఆలయం ప్రారంభంలో ఉన్న కుడ్యచిత్రం చిదంబరం ఆలయంలోని బంగారపు మండపాన్ని సూచిస్తుంది.

తమిళనాడులోని లింగాల్లో ఆకాశ లింగాన్ని అతి పవిత్రంగా పేర్కొంటారు. దానికి ఒక ఆకారమంటూ ఉండదు. గర్భగుడిలో శూన్య ప్రదేశముంటుంది. ఉపనిషత్తుల జ్ఞానం పొందడానికి ఇది ఉత్తమమైన మార్గమని అంటారు.

12, 16 శతాబ్దాల మధ్య ఈ ఆలయం 40 ఎకరాలకు విస్తరించింది. లోపలి నాలుగు గోపురాలు 13వ శతాబ్దంలో నిర్మించినవి. బయటి గోడలు, ప్రహరీ గోడలు చివరిగా 16వ శతాబ్దంలో ఏర్పరిచారు.కాలక్రమేణా గొప్ప గొప్ప దేవాలయాల్లో కుల దైవాల ప్రాభవంతో పాటు రాజులు తమ వైభవాన్ని కూడా వర్ణించడం మొదలుపెట్టారు.

రామేశ్వరం

ఆ తర్వాత నాయక రాజులు ఈ ఆలయాల చుట్టూ ప్రాకారాలు, వసారాలు నిర్మించి వాటి వైభవాన్ని మరింత పెంచారు. ఇవి ఆలయ వివిధ భాగాలను కలుపుతూ ఎంతో ఆహ్లాదకరంగా భక్తులు ఒక చోట నుంచి మరో చోటికి నడుచుకుంటూ వెళ్లి పూజలు జరుపుకునేందుకు వీలుగా ఉన్నాయి. రామేశ్వరంలో శివాలయం చుట్టూ ఈవిధంగా నిర్మించిన ప్రాకారాలు ప్రఖ్యాతి గాంచినవి. దాదాపు ఒక కిలోమీటరు వరకు ఈ ఆలయ వసారాల వెడల్పు 5 నుంచి 6 మీటర్ల ఎత్తు వరకు ఉంటాయి. వీటి పైకప్పులు 7 మీటర్ల ఎత్తుంటాయి. ఈ వసారాల కింద ఉన్న కొన్ని వందల స్తంభాల మీద అద్భుత శిల్పాలు చెక్కి ఉంటాయి.



మీనాక్షి ఆలయం

నాయక రాజులు చేసిన గొప్ప కార్యాల్లో మధురైలో మీనాక్షి దేవాలయ నిర్మాణం అత్యంత ముఖ్యమైంది. ఇప్పటివరకూ నిర్మించిన పెద్ద ఆలయాల్లో మీనాక్షి ఆలయం ఒకటి. దీన్ని 17వ శతాబ్దం మధ్యలో నిర్మించారు. ఈ నిర్మాణంలో రెండు ఆలయాలుంటాయి. సుందరమైన దేవుడిగా కొలిచే సుందరేశ్వరుని ఆలయం శివునికి, మీనాక్షిగా కొలిచే అమ్మవారి ఆలయాన్ని ఆయన భార్యయైన పార్వతికి అంకితమిచ్చారు. ఎనిమిది ప్రవేశ ద్వారాలతో ఈ ఆలయం ఎంతో అద్భుతంగా ఉంటుంది. వీటిలో ఒక ద్వారం దాదాపు 200 మీటర్ల ఎత్తుంటుంది. ప్రతి ద్వారం మీదా ఉన్న కొన్ని వందల శిల్పాలు పర్యాటకులను ఎంతగానో పరవశింపజేస్తాయి. మీనాక్షి ఆలయ సముదాయంలో దాదాపు 33 మిలియన్ల శిల్పాలున్నట్టు ఆలయ అధికారుల అంచనా. అక్కడికి వెళ్లి చూసిన వారికి ఇంకా ఎక్కువే ఉంటాయేమో అనిపిస్తుందట! దక్షిణ భారత్‌లోని ఆలయాల్లో మొదటి మిలీనియం చివరిలో పూజా విధానంలో మార్పు వచ్చింది. గర్భగుళ్లలో కంచు విగ్రహాలను ఆరాధించడం మొదలు పెట్టారు. భక్తులకు దర్శన భాగ్యం కలిగించడానికి వీటిని గర్భగుడి బయటికి, చివరకు ఆలయం బయటికి కూడా తీసుకువచ్చారు. గర్భగుడిలోని కంచు విగ్రహాలను ఊరేగింపు సమయాల్లో, పండుగ సందర్భాల్లో బయటికి తీస్తున్నారు. దీనివల్ల భక్తులు నేరుగా దేవుళ్లను దర్శించే అవకాశం లభిస్తుంది.

పండుగ సమయాల్లో వేలసంఖ్యలో అమ్మవారి దీవెనల కోసం వచ్చే భక్తులకు సరైన సౌకర్యాలను కల్పించేందుకు ఆలయ ఆవరణాన్ని పెంచారు. ప్రతి రోజూ సాయంత్రం మీనాక్షి ఆలయంలోని అమ్మవారిని పడకగదిలోకి చేరుస్తారు. శివునికి చిహ్నంగా ఆయన పాదాలను అక్కడ ఉంచుతారు. తెల్లవారుజామునే భక్తిగీతాలను ఆలపిస్తూ భక్తులు వారిని నిద్రలేపుతారు. నాయక రాజుల కాలంలోనే ఈ ఆలయంలో భక్తుల స్నానాల కోసం పెద్ద పెద్ద నీళ్ల ట్యాంకులను ఏర్పాటు చేశారు. పూజా కార్యక్రమాల అనంతరం సాయంత్రం సమయంలో భక్తులు ఆలయ ప్రాంగణంలోని ఈ నీళ్ల ట్యాంకుల దగ్గరే విశ్రాంతి తీసుకుంటారు. ఇక్కడ భక్తులు ధ్యానం చేసేందుకు వీలుగా ఆలయాలను విస్తృతపరిచారు. అనేక శిల్పాలతో అలరించే స్తంభాలతో ఆకట్టుకునే గదులు నాయకుల కాలంలోనే నిర్మించారు.

వెయ్యి స్తంభాల గుడి

ఇక్కడి వెయ్యి స్తంభాల గుడి 16వ శతాబ్దం నాటిది. ఇది పెద్ద పెద్ద శిల్పాలతో పర్యాటకులకు కనువిందు చేస్తుంది. ఒక్కో స్తంభాన్ని ఒక్కో పెద్ద గ్రానైట్ రాయితో చెక్కారు. ఇవి నాటి చిరస్మరణీయ కళకు గుర్తులు.

12 సంవత్సరాలకు ఒకసారి మీనాక్షి ఆలయానికి మరమ్మతులు జరిపిస్తుంటారు. ఈ సమయంలో ఆలయ గోపురం మీద శిథిలమైన వాటిని సరి చేయడం, అవసరమైతే కొత్తవాటిని పెట్టడం, వాటికి రంగులు వేయడం వంటివి చేస్తారు. నేటికీ ఈ సాంప్రదాయాన్ని పాటిస్తున్నారు.

విష్ణు ఆలయం

దక్షిణ భారతదేశంలోని శ్రీరంగంలో గల విష్ణు ఆలయం సహజ జీవితపు కేంద్రానికి ఒక ఉదాహరణ. కావేరి నది డెల్టాలోని ఈ ఆలయసౌందర్యం భక్తులను మైమరిపిస్తుంది. ఇది 7, 8వ శతాబ్దాల కాలంలో కట్టినదట. ప్రస్తుత నిర్మాణాలు 1371 ఎ.డి కాలం తరువాత నుంచి కట్టించినవి. ఈ ఆలయం పూర్తి ఆకారాన్ని సంతరించుకుంది శ్రీరంగం రాజధానిగా నాయక రాజులు పరిపాలనలోకి వచ్చినతరువాతే. అసంపూర్తిగా మిగిలిన దక్షిణ గోపురాన్ని ఈ మధ్యే పూర్తి చేశారు. అది దాదాపు 236 అడుగుల(70.8మీ) ఎత్తుంటుంది.

ఈ ఆలయ ప్రాంగణం ఎంతో విశాలంగా, ఆహ్లాదకరంగా ఉంటుంది. ఇది దేశంలోనే అతి పెద్ద ప్రాంగణం కలది. ఈ ఆలయానికి 21 గోపురాలుంటాయి. అయితే అందులో కొన్ని అసంపూర్తిగా ఉన్నాయి. గర్భగుడి చుట్టూ ఏడు గోడలతో ఆవరించి ఉన్న ప్రాంగణం ఉంటుంది. ప్రాచీన కాలం నుండీ ఆలయాలను ఐహిక ప్రపంచం నుండి వేరు చేస్తూ ప్రహరీ గోడలుండేవి.

శ్రీరంగం ఆలయంలో అద్భుతమైన స్తంభాల గదులున్నాయి. నాలుగవ గోడ తూర్పు ద్వారం దగ్గరి గదిలోని శిల్పాలు ఎంతగానో అబ్బురపరుస్తాయి. ముందరి కాళ్లపై లేచిన గుర్రాల శిల్పాలు ముచ్చటగొల్పుతాయి. ప్రాచీన ఆలయాల్లో చిన్న చిన్న నిర్మాణాలుండేవి. అందులోని శిల్పాలకు చాలా ప్రాముఖ్యత ఉండేది. వీటి అందానికి ఆకర్షితులై భక్తులు ఆలయాలను సందర్శించేవారు.

★



వేయి స్థంభాల గుడి

ఆటా! క్రూర వేటా!!

టీవీ పెట్టిన దగ్గరనుంచి ఎన్నో పోటీలు. మహిళలకు, పిల్లలకు, యువతకు...మాంచి కాలక్షేపం. మరీ ముఖ్యంగా పిల్లలు పాల్గొనే వాటి గురించి ప్రత్యేంగా చెప్పుకోవాలి. క్విజ్ పోటీ, పాటల పోటీ, నృత్యాల పోటీ. అయితే ఈ పోటీల్లో పరుగులు తీసి అగ్రగామిగా నిలవడం కోసం పిల్లలు ఏం కోల్పోతున్నారు? ఒక బాల్యాన్ని.. తూనీగల్లాగ ఏ బాధ్యతా బరువూ లేకుండా తెల్ల ముత్యం తునకల్లా సాగాల్సిన బాల్యాన్ని.. ఆటల పోటీల్లో, చుట్టూ మనుషులూ, వారి సంబంధ బాంధవ్యాలు, ప్రవర్తనా రీతులు, రివాజులు అర్థం చేసుకోవాల్సిన అర్థవంతమైన బాల్యాన్ని... రియాల్టీ షో కళ్లు పొడిచే కాంతిలో నిలబెడితే.. ఏమవుతుంది? అసలీ రియాల్టీ షోల మాయాజాలం ఏమిటి?

- దేవి

చిన్న బిడ్డలు వాళ్లు... బుడి బుడి నడకలతో తడబడే పరుగులతో వచ్చీరాని పలుకులతో... మనసుని గిలిగింతలు పెట్టి ఈ లోకంలో ఆనందం నింపడానికి వచ్చిన సమలోకపు దూతలు వాళ్లు. విప్పారిన కళ్లతో తల్లిదండ్రుల్ని, కుటుంబాన్ని, లోకాన్ని, ఈ లోకంలోని ప్రతి వస్తువునీ .... విచిత్రంగా చూస్తూ ఆశ్చర్యపోతుంటారు. అనుకరిస్తూ నేర్చుకుంటారు. వాళ్ల మానాన వాళ్లని నేర్చుకోనిస్తే... వాళ్లకి ఆసక్తి కలిగింది నేర్చుకునే అవకాశం కలిగిస్తే... ప్రతి బిడ్డా ఓ అద్భుతం...

బిడ్డలు ఈ లోకానికి ఎంత అవసరమో.. ఆనందమో... వారెంత గొప్పగా నేర్చుకోగలరో వారికి నచ్చిన అంశం నిచ్చెన లేకుండా వారు ఆకాశాన్ని ఎట్లా అందగలరో ఘనీభవించి పోయిన పెద్దలకు అర్థం కాదు.

మనపట్ల అణుమాత్రం అపనమ్మకం లేకుండా అమాయకమయిన విశ్వాసంతో వుండే పిల్లల్ని వారి మంచి కోసం ఏంచేస్తాం...

చదువు కోసం రెసిడెన్షియల్ అనే బందిఖానాలో పెడతాం...

లేని భాషలో ఆసక్తిలేని అంశాల్ని యంత్రాల్లా రుబ్బిస్తాం.... వారు మనం చెప్పింది చేయకపోతే... మనం కోరినట్టు వుండకపోతే... తిడతాం, కొడతాం, ఏమైనా చేస్తాం....

మన మధ్యతరగతి తల్లిదండ్రులకు బిడ్డలు ఒక స్టేటస్ సింబల్.. ఏ స్కూలు, ఎన్నో ర్యాంకు... ఇది ఒక భాగం. కానీ ఇదే చాలదు. ఎంత టాలెంటు ఉంది. దేంట్లో వుంది.... సంగీతమా, డాన్సా, ఏదన్నా వాయిద్యమా.. ఇంకేదయినా ఆటా...? అరంగుళం ఆసక్తిని బిడ్డ చూపితే చాలు.. నిద్రపోయే సమయం తప్ప తీరికలేని జీవితం... చదువు.. సాధన.. సాధన... సాధన... పోనీ సాధన చేసి ఆకళను నేర్చుకుంటే.. ఆనందిస్తే చాలదు. ఇప్పుడు దాన్ని ప్రదర్శించడం ముఖ్యం... పేరు ముఖ్యం.. పేరుతో వచ్చే గుర్తింపు, ఆ గుర్తింపు ద్వారా వచ్చే సంపాదన.. అది అసలయిన పదం.. దీనికి తేలిక మార్గం ఇప్పుడు దొరికింది. దాని పేరే రియాల్టీ షో..

పచ్చి వ్యాపారం

వార్తలు వాటి సంచలనాలు, సినిమాలు వాటి ఉద్వేగాలు ఇవి ప్రేక్షకుల సంఖ్యను చాలినంత పెంచనప్పుడు పాశ్చాత్య మాధ్యమం కనిపెట్టిన తారక మంత్రం రియాల్టీ షో.. వాస్తవాలు చూపించడానికి దీనికీ అసలేం సంబంధం లేదు. నిజానిజాలతో ప్రమేయం లేదు. చివరి వరకు ఒక పద్ధతి ప్రకారం ప్రణాళికా రచనతో నడిచే... నడిపించే.. పోటీలు. కౌన్ బనేగా కరోడ్‌పతి' వంటి వాటి నుండి ప్రారంభమైనాయి. డబ్బే ఈశ్వరుడైన ఈ ప్రపంచీకరణలో తేలిగ్గా డబ్బు సంపాదించే లాటరీ లాంటి ఆకర్షణ.. అంతే విపరీతమైన ఆదరణ.. క్విజ్ పోటీలు, ఆ పోటీలు, ఈ పోటీలు, పాటలు, మాటలు, డాన్సుల పోటీలు... ఉద్రేకాల్ని రెచ్చగొట్టి సొమ్ము చేసుకునే వ్యాపారం రియాల్టీ షో... వండుకుంటే.... తింటే.... పడుకుంటే... కొట్టాడుకుంటే... కోపం వస్తే సెలబ్రిటీలు ఎలా అవుతారు? ఇతర్ల జీవితాల్లోకి చివరికి స్నానం చేస్తే తొంగిచూడాలనే మానవ సహజమైన కుతూహలాన్ని కాసులుగా మార్చేందుకు 'బిగ్ బ్రదర్' వంటి రియాల్టీ షోలు... ఇవన్నీ మనుషుల్లోని శక్తి సామర్థ్యాలని వెలికి తీసేవి కొన్ని అనీ, సహజ లక్షణాలను తవ్వి తీసేవి కొన్ననీ వాటికి కితాబులు.. వీటి నుండి వీరు పొందిన వారితో మళ్లీ స్వయం వరాలు, శోభనాలు అన్నీ బహిరంగ ప్రదర్శనకు పెట్టి పచ్చి వ్యాపారం చేయడం... ఒకపక్క

పెద్దవాళ్లతో ఇవి చేయిస్తూనే రెండోపక్క పిల్లలపై దృష్టి సారించాయి టీవీ వ్యాపార సంస్థలు.

క్విజ్ పోటీలతో మొదలయి అశ్లీల నృత్యాల దాకా చేరాయి. టీవీ చానళ్లలో బాల మేధావుల్ని, బాల కళాకారుల్ని వెలికితీసే పేరిట కుప్పి గంతులు మొదలయ్యాయి. ఇటువంటి నృత్య పోటీలో వత్తిడిని తట్టుకోలేక ఓ పాప నరాలు చిట్లిపోతే, మరొక అమ్మాయి ఓటమి భరించలేక ఆత్మహత్య చేసుకుంది. ఈ కేసు సుప్రీం కోర్టుకు వెళ్లి పసిబిడ్డల్ని ఇలాంటి షోలలో పాల్గొననివ్వవద్దని తీర్పు వెలువడింది. ఇటువంటి కార్యక్రమాలు పిల్లల ఎదుగుదలను దెబ్బ తీస్తాయిని సొలిసిటర్ జనరల్ సుప్రీం కోర్టుకు వివరించారు. అయినా గానీ "షో" లు ఆగలేదు. పిల్లలతో వ్యాపారం సాగుతూనే వుంది.

ఇంతలో ఎన్‌డిటీవీ ఏడాది రెండేళ్ల చంటి బిడ్డల్ని తెచ్చి కాబోయే తల్లిదండ్రులు అంటే అమ్మాయిలు అబ్బాయిలు వీరిని ఎలా సంబాళిస్తారో చూడండని ఒక వినోదం ప్రారంభించింది. ఈ దుర్మార్గంపై అనేక మంది స్పందించి జాతీయ బాలల హక్కుల కమీషన్‌కు ఫిర్యాదు చేశారు. బాలల హక్కుల కమీషన్‌కు ఫిర్యాదు చేశారు. బాలల హక్కుల కమీషన్ బాలల మానసిక నిపుణులతో, విద్యావేత్తలతో చర్చించి కొన్ని మార్గదర్శక సూత్రాలు రూపొందించే ప్రయత్నం చేసింది. ఈ కాలంలో పై ప్రదర్శనను ఆపాలని కోరింది. ఢిల్లీ హైకోర్టు స్టే ఇచ్చింది. దాంతో ప్రాంతీయ ఛానళ్ల రెచ్చి పోయాయి. తెలుగులో మాత్రం కొన్ని వినోద చానళ్లు చెలరేగిపోయాయి.

ఎంపిక ఎవరు ఎలా చేస్తారు?

ఎంపిక ప్రక్రియతో ఈ పీడన మొదలవుతుంది. ఈ రియాల్టీ షోలకి 10 నుండి 12 మంది అద్భుత (?) సామర్థ్యం గల పిల్లల ఎంపిక కోసం వేల మంది పిల్లలు మధ్య పోటీ.. ఎంపిక సూత్రాలేమిటి? తెలియదు. అర్హతలేమిటి? తెలియదు. ప్రమాణాలేమిటి? తెలియదు. ఎవరు ఎంపిక చేస్తారు? ఆ ఛానల్ వాళ్ల నిర్ణయించినవారు. వారికి ఉండే అర్హతలేమిటి? అది కూడా చానల్ వాళ్ల ఇష్టం. పోనీ ఎంపికలో పారదర్శకత వుంటుందా... ప్రశ్నించవచ్చా? అస్సలు కుదరదు. చానల్ ఆదేశం ప్రకారం, ఆ ప్రొడ్యూసర్ ఇష్టారాజ్యం సాగుతుంది. ప్రోగ్రాంకి రేటింగ్ వచ్చినంతకాలం షో నిర్వాహకుల మాటకు ఎదురు లేదు. ఫిజియోథెరపిస్టులు నృత్యాల నిర్దేశకులవుతారు. ఉచ్చరణ రాని వారు వ్యాఖ్యాతలవుతారు.

ఓటమితో ఒత్తిడి

కానీ ఎంపిక కాని వేలాది మంది బాలలు తమకు సామర్థ్యం లేదనీ, వున్నా బాగా ఇవ్వలేదనీ భావిస్తారు. కొంచెం సున్నితంగా వుండేవారు కుంగిపోయి కన్నీరుపెడతారు. ఆత్మన్యూనత ప్రారంభం అవుతుంది. తల్లిదండ్రుల తిట్లు, వత్తిడి కూడా తోడయితే చెప్పేదేముంది. వేల పసి హృదయాల్ని వారి లేత భావాల్ని తొక్కుకుంటూ ఎంపిక పూర్తవుతుంది. ఈ ఎంపిక కోసం ముందుగా జరిగే సాధన.. శ్రమ.. వత్తిడి.. చివరికి నిరాశ.. ఆ బిడ్డలకు ఇది తేలిగ్గా తీసుకోవాలనీ, బడి ఆటల్లో ఓడితే ఎంతో ఇదీ అంతేననీ బాధపడకూడదని ఎవరూ చెప్పరు. అలా చెబితే పోటీ పడాలనే తపన తగ్గిపోతుందట.. కాబట్టి ఇది కీలకం.. దీని పైనే మన గౌరవం, నీ సామర్థ్య వికాసం ఆధారపడి వున్నాయని నూరిపోస్తారు. పిల్లలు ఎంపిక కాకపోతే (వారి కోరికలు నెరవేరని ఉక్రోషంతో) తల్లిదండ్రులు కూడా ఏడుస్తారట... పాపం... పిల్లలు భారీ సెట్టింగుల్లో లైట్ల మధ్య చెమటోడుస్తుంటే.. పక్కగా కుర్చీల్లో కూర్చుని కెమెరాకి చప్పట్లు, నవ్వులు, కన్నీళ్లు చూపే మహత్తర అవకాశం చేజారి పోయింది మరి. తాము తమ జీవితంలో పొందాలనుకున్న ఫోకస్ బిడ్డల ద్వారా పొందే చాన్సు పోయింది... అశాభంగం కదా!

'శిక్షణ

ఎంపికయిన పిల్లలు ఏంచేస్తారు? ముందుగా చట్ట వ్యతిరేక ఒప్పందం కాంట్రాక్టు రాయించుకుంటారు. మూడేళ్లు ఇంకెక్కడికీ పోరాదని. ఈ ఒప్పందం పిల్లల తరుపున పెద్దలు చేస్తారు... అది నేరం (పిల్లలతో చేయించినా నేరమే). ఒప్పందం చేసుకున్నాక వారికి నృత్య శిక్షణ ఇస్తారు. 45 రోజులు, 2 నెలలు.. ఎంతయినా కావచ్చు. ప్రతి బృందానికి ఒక కొరియోగ్రాఫర్. అతను ఒక హాలు అద్దెకు తీసుకుని అక్కడే రిహార్సల్స్.. అక్కడే తిండి.. అక్కడే పడక. కొంత మంది తల్లిదండ్రులు కూడా వుంటారు. ఎక్కువ మంది పిల్లల్ని వదిలి వెళతారట. వారి పనుల మధ్య మధ్యన వచ్చి శ్రద్ధగా వచ్చి చూసుకుంటుంటారు. ఇది శిక్షణా వ్యవహారం. పిల్లల్ని ఎలా చూస్తున్నారు అనేది పర్యవేక్షణ వుందా? ఎవరు చేస్తారు? అంతా చానల్ వాళ్లే. తర్వాత ఇక షూటింగ్... పాల్గొనే పిల్లలు వారు సాధన చేసిన నృత్యాలు.. శాస్త్రీయం, జానపదం, శృంగారం, ఐటం సాంగ్స్.. వీరిపై తీర్పు చెప్పే జడ్జీలు... పిల్లలకు నేర్పిన కొరియోగ్రాఫర్. ఆ బృందాన్ని ప్రోత్సహించే మెంటర్ ప్రతి బృందానికీ..!

సర్కస్ జంతువులే

షూటింగ్ ఆగకుండా అర్ధరాత్రి కూడా నడుస్తూనే వుంటుంది. ఆగితే డబ్బు నష్టం. కాబట్టి నిద్రపోయే పిల్లల్ని కొట్టి లేపి మరీ షూటింగ్ చేస్తారట. నిద్ర పోతుంటే మేకప్‌లు వేస్తారట.. వేళకాని వేళల్లో పోటీల కోరల్లో ఆ పసికూనలు

చదువు తప్ప మరేం నేర్పొద్దా?

పిల్లలకు చదువు కూడా ఆట పాటల ద్వారా నేర్పాలి. ఆట పాటలంత వినోదాన్ని ఆనందాన్నిచ్చేదిగా చదువు కూడా వుండాలి. పిల్లల శక్తి సామర్థ్యాలు రకరకాలుగా వుంటాయి. వారి ఆసక్తిని బట్టి వారు మెచ్చించే సమయాన్ని బట్టి పిల్లలు నేర్చుకుంటారు. అది కూడా ఒకే రకంగా ఒకే వేగంతో ఒకే స్థాయిలో నేర్చుకోరు. కళల్లో ఏది నేర్చుకోవాలన్నా కనీస పరిపక్వత సాధించడానికి సంవత్సరాలు పడుతుంది. సంవత్సరాల నిరంతర సాధనే అద్భుత కళా రూపాల్ని, కళాకారుల్ని సృష్టిస్తుంది. అలా తమకు ఆసక్తి, శక్తి వున్న కళను నేర్చుకోవడానికి సాధన చేయడానికి దాన్ని వృత్తిగా స్వీకరించడానికి ప్రతి బిడ్డకూ హక్కుంది. అటువంటి అవకాశం కల్పించాలనేదే విద్యావేత్తల అభిప్రాయం.

శ్లోకాన్ని తాత్పర్యాన్ని బట్టీ వేసి వల్లించినంత మాత్రాన భగవద్గీత సారాంశం అర్థం అయినట్టుకాదు. చెప్పింది చెప్పినట్టు సాధన చేసి లయలో అడుగులు వేసినంత మాత్రాన అది కళాత్మకత కాదు. అనుకరణ మాత్రమే. పిల్లలు చేసేది ఎక్కువ భాగం ఇదే. తర్వాత కాలంలో బిడ్డకు స్వంత ఆలోచన ఏర్పడి అనుభవం వస్తేనే దానికి తనదయిన సృజన జోడించగలుగుతుంది. అప్పుడది కళా ప్రదర్శన అవుతుంది. స్వంతదనం, ప్రత్యేక ముద్రలేని ఏ ప్రదర్శన అయినా అనుకరణగానే మిగిలిపోతుంది.

వయసుకు తగ్గట్టు...

పిల్లలను వారి వయసుకి అనువైన వాటిని ప్రదర్శింప చేయడం వారికీ తేలిక, చూసేవారికీ ఆహ్లాదంగా వుంటుంది. పరమ బూతు పాటలకు లేత శరీరాల్ని వికృత భంగిమల్లో వికారంగా ప్రదర్శించడం వల్ల చూసే వారిలో తప్పుడు భావాలకు దారి తీస్తుంది.

బిడ్డల పట్ల కామదృష్టి లేని వారికి కూడా వారి శరీరాల్ని ఇంకో దృష్టిలో చూసేందుకు ఇటువంటి ప్రదర్శనలు వీలు కలిగిస్తాయి. లేని భావాల్ని రెచ్చగొడతాయి. పిల్లలపై లైంగిక వేధింపులు, స్పర్థలు, చర్చలు పెరగడానికి పరోక్షంగా కారణం కావచ్చు.

పరిధుల అతిక్రమణ

'ఈ రియాల్టీ షోలు బిడ్డల గౌరవానికి, హుందాతనానికీ, స్వచ్ఛతకీ, క్రమశిక్షణకీ గల పరిధుల్ని అతిక్రమించాయి. రాజ్యాంగంలో పేర్కొన్న ఆర్టికల్ 39 (ఇ, ఎఫ్), 45, 46ల్లో బిడ్డలకు రాజ్యాంగం కేటాయించిన హక్కుల్ని ఉల్లంఘించడం ద్వారా ఇది మానవ హక్కుల ఉల్లంఘన కిందికి వస్తుంది. యువతకు హానికారక ప్రచురణల చట్టం 1956, బాల నేరస్థుల చట్టం 2000, మహిళల అశ్లీల ప్రదర్శనా నిషేధ చట్టం 1986 అను కూడా ఈ షోలు అతిక్రమించాయి"

-జస్టిస్ సుభాషణ్ రెడ్డి, మానవ హక్కుల కమిషన్ చైర్మన్

హక్కులను కాపాడాల్సింది ప్రభుత్వాలే

ఐక్యరాజ్య సమితి బాలల హక్కుల ఒప్పందంపై 1991లో సంతకం చేసిన భారతదేశం ఆ హక్కులను కాపాడుతోందా?

"బిడ్డలకు అన్ని రకాల హింస నుండి, వత్తిడి నుండి లైంగిక అత్యాచారాలు, మానసిక శారీరక లైంగిక వేధింపుల నుండి రక్షణ పొందే హక్కు ఉంది.

స్వేచ్ఛగా విద్య నేర్చుకోవడానికి ఆటపాటలతో గడపడానికి, విశ్రాంతికీ వారికి హక్కు వుంది.

బాల కార్మికత నుండి వారిని రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. మరి ఈ మీడియా బాల కార్మికులను ఎందుకు రక్షించడం లేదు?"

ఎగురుతుంటారు సర్కస్ జంతువుల్లాగా (సర్కస్‌కు జంతువులను వాడరాదని జంతు ప్రేమికులు తీవ్రంగా అభ్యంతర పెడుతున్నారు) ఆడడం... చిలక పలుకులు వల్లించడం.. పొగిడితే నవ్వడం.. తెగిడితే ఏడ్వడం... వీరి గెలుపోటములకు తల్లిదండ్రుల మొహాలపై క్లోజప్పు... వారి నవ్వులు, ఏడ్పులు.. చిట్ట చివరికి ఎవరికో ఒకరికి కిరీటం పెట్టడం, వాళ్లేదో ప్రపంచాధిపత్యం లభించినట్టు ఉక్కిరి బిక్కిరయిపోవడం..

నిరసన ఎందుకు?

దీనిపై ఎందుకు నిరసన వెల్లువెత్తింది? ఎందుకు రాష్ట్ర మానవ హక్కుల కమీషన్ దగ్గర పైన చెప్పిన ఫిర్యాదులు దాఖలయ్యాయి?

టీవీ గానీ, సినిమా గానీ పరిశ్రమలే.. ఒక పరిశ్రమలో పిల్లల్ని వినియోగించడం అంటే బాలకార్మికుల్ని పనిలో పెట్టుకున్నట్టే. వారి బాల్యానికి విఘాతం కలిగించినట్లే. వివిధ చేతివృత్తిదారుల కుటుంబాలలో సహాయపడే పిల్లల్ని బాలకార్మికులుగా పరిగణించినప్పుడు ఇక్కడ ఎందుకు పరిగణించడం లేదు? అంటే వీరు బడికి వెళ్తున్నారు. ర్యాంకులు కూడా తెచ్చుకుంటున్నారట. మరి విద్యాహక్కు చట్టం 2009 ప్రకారం బిడ్డల్ని బడి చదువు నుండి ఆటంకం కలిగించే ఏ పనయినా బిడ్డలు చేయకూడదని కదా? అదెందుకు వర్తించదు.. బడి చదువు, ఆపైన తీవ్రమైన శ్రమ... బిడ్డకి మంచివా.. బిడ్డ భరించగలదా? ఇక కాంట్రాక్టు.. ఒక బిడ్డ తరుపున ఒప్పందం చేసుకుని ఆ బిడ్డను వ్యాపారానికి వినియోగిస్తే (షోలు యాడ్లద్వారా కోట్లు గడిస్తున్నాయి. రేటింగ్‌లు పెరిగేకొద్దీ యాడ్లు పెరుగుతాయి. దాంతో ప్రొడ్యూసర్ ఆదాయం పెరుగుతుంది) అది వెట్టిచాకిరి కిందికి వస్తుంది.

పిల్లలపై ఎలాంటి ప్రభావాలుంటాయి?

ఒక పరిశ్రమ (టీవీ చానల్) బిడ్డల్ని వాడుకున్నప్పుడు ఎవరికి తెలియజేయాలి? లేబర్ ఆఫీసరుకు చేశారా? లేదు... బిడ్డల శిక్షణ, అక్కడి పరిస్థితులు, తిండి, వసతి, పెద్దల ప్రవర్తన, పని గంటలు, శిక్షణా తీరు, శిక్షలు.. ఎవరికయినా సమగ్రంగా తెలుసా? దీనిపై లేబరు డిపార్టుమెంటు ఎందుకు చర్య తీసుకోలేదు? బిడ్డల్ని నెల, రెండు నెలలు ఇళ్లనుండి తెచ్చి పని ప్రదేశంలో వుంచి పరిశ్రమలో (టీవీ) పనిచేయించడం... ఒప్పందం ముందే చేసుకోవడం వెట్టి చాకిరీ కాకపోతే ఏమిటి? మిరుమిట్లు గొలిపే లైట్ల మధ్యన శరీరంలో తేమని, శక్తిని పీల్చేసే ఫ్లడ్‌లైట్ల మధ్యన నిరంతరాయంగా షూటింగ్ చేయడం... బిడ్డల ఆరోగ్యం ఏమవుతుంది? విపరీతమైన మేకప్, ఆ లేత చర్మం అట్టగట్టిపోదా? అదేం ఖడ్గమృగం చర్మం కాదుకదా? ఇక నృత్యాల్లో శ్రమ ఒక ఎత్తయితే అశ్లీల నృత్యాలు మరో ఎత్తు... సినిమాల్లో క్లబ్బు డాన్సులు, పచ్చి శృంగారం ఒలకబోసే ఐటం సాంగ్స్ ఈ పసివాళ్ల ప్రదర్శించడం.. తామేం ప్రదర్శిస్తున్నారో పదేళ్ల లోపు పిల్లలకి అంతగా అర్థం కాకపోవచ్చు కానీ 10 - 15 సంవత్సరాల పిల్లలు కిశోర వయసులోకి అడుగు పెడుతున్న వారు.. అప్పుడప్పుడే తమ శారీరక మార్పులతో కొంత గిలిగింత, కొంత ఇబ్బంది, భయాలతో గందరగోళ పడుతున్నవారు...



వారికి అర్థం అయి కాని దశ... ఓ కుతూహలం రేకెత్తే వయసులో ఇటువంటి పాటలకు శరీరాన్ని ప్రదర్శించడం ఎటువంటి భావాల్ని కలిగిస్తుంది? ఏ అంతర్గత ప్రభావాలకు లోను చేస్తుంది? ఏ తొందరపాటుకు వారిని బలి చేస్తుంది? ఎవరికయినా అంచనా వుందా?

ఏ ప్రభావం చూపకుండా వుండడానికి వాళ్లేం రాళ్లుకాదు. తమ అనుభవం లోకి వచ్చే ప్రతిదాన్ని ఇసుక నీటిని పీల్చినంత వేగంగా పీల్చుకునే వయసులో వున్న పిల్లలు. వీరిని శృంగార తారలతో పోల్చి మెచ్చుకోవడం.. అదీ ఆ డాన్సు జడ్జీలు పసివారికి చూపే ఆదర్శం. ఈ బిడ్డలకి తమ శరీరంపై గౌరవం ఏమన్నా మిగులుతుందా?

ఇక అక్కడి భాష... ఒకరినొకరు తిట్టుకోవడం అసభ్య పదాలు... సామెతలు ఒకటేమిటి భాషలో బజారుతనం అంతా అక్కడే... ఇదంతా ఆ పిల్లలు తమంతట తామే చేస్తున్నారని నమ్మమంటున్నారు నిర్వాహకులు. మర్యాదస్తులయిన మధ్యతరగతి కుటుంబాల పిల్లలు వీళ్లు. ఇంట్లోనూ, బడిలోనూ, బంధుమిత్రులతోనూ ఇలాంటి భాషే వాడుతున్నారా? లేదు.

ఇక మెంటర్స్ వాడే భాష వారి హావభావాలు వారి వికార చేష్టలు వర్ణించడానికి సరైన భాషలేదు. చూసి అసహ్యించుకోవడం తప్ప దారిలేదు. జడ్జీలు కూడా వీరితో పోటీ పడుతుంటారు. వీరికి తోడు సమాజానికి సందేశాలు జారీచేసే సినీరంగ ప్రముఖులు కూడా కళ్లప్పగించి చూస్తూ కేరింతలు కొడుతుంటారు.

ఒక ఓటమి రాగానే కన్నీళ్లు వరదలవుతాయి. ఇంట్లో శవాల్లేచినట్టు తల్లులు గుండెలు బాదుకున్నంత పని చేస్తారు. జడ్జీలు ఆకాశానికెత్తడమో, పాతాళానికి పారేయడమో చేసేపటప్పుడు ఆ పసిమొహాలు గిలటెన్ కింద పెట్టిన శిరస్సుల్లా వుంటాయి.

టాలెంట్ ప్రదర్శనకోసం అనే అనుకున్నా దానికి ఇంత శ్రమ, శారీరక, మానసిక ఉద్రిక్తతలూ, నిస్పృహలు వరసగా పిల్లలపై స్వారీ చేస్తుంటే.. అది వారి వికాసానికి దోహదం అవుతుందా?

ఈ ఉన్మాదం ఎంతస్థాయికి చేరిందంటే బంతుల్లా ఎగరేసినా, కాళ్లతో తన్నినా, కళ్లు తిరిగినా, ఊపిరాడక ఉక్కిరిబిక్కిరి అయినా షో ఆగదు... పిల్లల్ని అలా మరిచారు. మలుస్తున్నారు.

పిల్లల టాలెంట్ వెలికి తీయాలంటే పీకలు కోసుకునే ఇటువంటి పోటీ అవసరమా? పోటీలు... పరీక్షలు ఏవీ పిల్లల శక్తి సామర్థ్యాలకు ప్రతీకలు కావని వాటిని ప్రోత్సహించవద్దనీ, ర్యాంకులు వద్దు, పరీక్షలు వద్దనీ మానసిక నిపుణులు ఘోషిస్తున్నారు. విద్యా విధానమే పోటీలకు దూరం కావాలనే ఆధునిక మార్గంవైపు మళ్లుతుంటే... ఇక్కడ పోటీ ఎందుకు?

వీరే స్కూళ్లకు వెళ్లొచ్చు

ప్రతిభ ప్రదర్శించాలంటే టీవీ ఛానళ్లు ఏదో ఒక స్కూలుకి వెళ్లి వారానికి రెండుసార్లో మూడుసార్లో అక్కడ ఆడుకుంటూ పాడుకుంటూ ఉండే పిల్లల్ని చూపించవచ్చు. వారి ప్రత్యేకతల్ని వివరించవచ్చు. ఈ షోల్లో మాదిరిగా మూసగా కాకుండా వారి సృజన లక్షల భిన్న రూపాల్లో వుంటుంది. ప్రతీసారి కొత్త

ఎవరు బాధ్యులు?

న్యాయ స్థానాలు చట్టంలోని సాంకేతిక అంశాలను మాత్రమే పరిగణిస్తాయా?

రాజ్యాంగ స్ఫూర్తిని చట్టం చేసిన నేపథ్యాన్ని హక్కుల ఉల్లంఘననీ పరిగణలోకి తీసుకోకపోతే సామాన్యులకు, నోరులేని బాలలకు న్యాయం జరుగుతుందా?

రాయాల్టీ షోలలో ప్రదర్శించే పిల్లల సమస్య ఒకటయితే చూసే పిల్లలు దుందుడుకుగా తయారవడం, నిర్లక్ష్యంగా జవాబు చెప్పడం... పెంకె పేచీలు పెట్టడం, తల్లిదండ్రులపై దురుసుగా ప్రవర్తించి అనరాని భాష వాడడం జరుగుతుంది. దీనికి ఎవరు బాధ్యత వహించాలి?

మానసిక ఒత్తిడితో దీర్ఘకాలిక దుష్ప్రభావం

రియాల్టీ పరీక్షలు పిల్లలపై మానసిక వత్తిడికి కారణమయి దీర్ఘకాలిక దుష్ప్రభావాన్ని చూపుతుందని మానసిక శాస్త్రవేత్తల అభిప్రాయం.

"ఈ రకపు కార్యక్రమాలు బిడ్డ ఇతర్లపట్ల నమ్మకాన్ని కోల్పోయే స్థితి కల్గించవచ్చు. తల్లిదండ్రులతో విడిపోతున్న యాంగ్జైయిటీ కలిగించవచ్చు. ఒక పద్ధతి లేని వాతావరణంలో పనిచేయడం బిడ్డ వ్యక్తిత్వ వికాసంపై చూపే ప్రభావం ఆ తర్వాత చూపవచ్చు... పేచీలు పెట్టడం, నిరాశ నిస్పృహలకు లోనుకావడం, తనకు తాను హాని చేసుకునే ధోరణి కూడా రావచ్చు. పెద్దవాళ్ల వినోదం కోసం పిల్లల్ని వాడడం అంటే గినీ పందులుగా వాడడమే"

—డా॥ మంజుమెహతా,
డా॥ శైలజా సేన్,
డా॥ రాజీవ్‌సేద్,
బాలల సైకాలజిస్టులు.

పాశ్చాత్య నృత్యమా? శాస్త్రీయ నృత్యమా?

పిల్లలు ఏం అభినయిస్తున్నారు? తద్వారా ఏ భావం ప్రదర్శిస్తున్నారు. ప్రేక్షకులు దాన్ని ఏ విధంగా స్వీకరిస్తున్నారనేదాన్ని బట్టే అది అసహ్యంగా వుందా లేదా అనేది ఆధారపడి వుంటుంది. పాశ్చాత్యమా, శాస్త్రీయమా అనే దాన్ని బట్టి కాదు. పచ్చి శృంగార గీతాలు శాస్త్రీయ సంగీత, నృత్యాల్లో కూడా వున్నాయి. అటువంటి వాటిని శరీరం పరిపక్వత చెందని వారు వాటిని అనుభవించనివారు, ఆ అనుభూతిని తెచ్చి పెట్టుకుని ప్రదర్శించడమో లేదా కృతకంగా చేయడమో, యాంత్రికంగా అనుకరించడమో రసానుభూతిని కలిగించదని ఒక పండిత చర్చ 5 శతాబ్దాల క్రితమే జరిగింది. భరతుని నాట్య శాస్త్రం కూడా ఇలాంటి ఉద్రిక్తతలు రెచ్చగొట్టే వాటిని సమర్థించలేదు.

పిల్లల్ని చూపిస్తే వేలాది పిల్లల ప్రతిభాపాటవం అందరికీ తెలుస్తుంది. టాలెంట్ వెలికి తీసేందుకే కంకణం కట్టుకుంటే... ఈ పని చేయవచ్చుగదా... దీనివల్ల ప్రయోజనం ఎక్కువ ఒత్తిడి, పీడన, హింస వుండదు. ఇష్టంగానే నేర్చుకున్న విద్యని చాతనయినంతగా సహజంగా పిల్లలు ప్రదర్శిస్తారుగా.

అహ అలా కాదు... కుదరదు... ఈ వాదన వెనుక అసలు మర్మం.. అదాయం... ఎలా రావాలి? పోటీ లేకుంటే ఉద్రిక్తత రాదు. తిట్లు లేకుంటే మజా లేదు. అశ్లీలం లేకుంటే వికారపు ఆకర్షణ రాదు. ఇవన్నీ లేకుంటే రేటింగులు రావు. రేటింగులు లేకుంటే యాడ్లు రావు. యాడ్లు లేకుంటే ఛానల్ నిర్వాహకులకీ నిర్మాతలకీ కోట్లు రావు. అదీ అసలు కత. ఇది పూర్తి పసి శరీరాల వ్యాపారం. ఎన్ని ముసుగులేసినా రియాల్టీ షోల అసలు వికృత రూపం అది.

అడ్డుకోడానికి చట్టాలు లేవా?

మరెందుకు చట్టాన్ని అమలు చేయాల్సిన అధికారగణం అమలు చేయలేదు? సరయిన చట్టాలే కదా? బాలకార్మిక నిషేధ చట్టం. యువతకు హానికర ప్రచురణల చట్టం (1956), బాల నేరస్తుల చట్టం, మహిళల అశ్లీల ప్రదర్శనా నిరోధక చట్టం, విద్యాహక్కుల చట్టం, సినిమాటోగ్రఫీ చట్టం, కేబుల్ నెట్‌వర్క్ నియంత్రణా చట్టం (1995), సమాచార సాంకేతిక చట్టం, అత్యాచార నిరోధక చట్టం అన్నింటిలో వీటికి వర్తించే అంశాలున్నాయి. వాటి స్ఫూర్తిని స్వీకరిస్తే చట్టాలకేం కొదవలేదు. మరెందుకు స్పందిచడం లేదు?

ప్రచార ప్రసార సాధనాలు చేసే ఏ పని కాదన్నా వారు నోరు గలవాళ్లు కాబట్టి ఇది భావ ప్రకటనా స్వేచ్ఛకు భంగం అని రచ్చకెక్కుతారు. తాము చేసే తప్పుడు పనులు వెలికి తీయకుండా వుండేందుకు రాజకీయ నాయకులు వీరికి మద్దతు పలుకుతారు. కాదంటే బదిలీలు, కక్ష్య సాధింపులూ జరుగుతాయి. అయినా పర్వాలేదని కేసు పెడితే కోర్టులో తిమ్మిని బొమ్మిని చేయగల న్యాయవాదులు... అవినీతి చెరలో చిక్కిన న్యాయ వ్యవస్థ లొసుగుల్ని వాడుకోవడం, చట్టంలో లొసుగుల్ని వాడుకోవడం... డబ్బుతో న్యాయాన్ని కొని పారేయడం జరుగుతుంది. అయినాగానీ చేద్దాం అని ఏ అధికారయినా ప్రయత్నిస్తే జనం మద్దతు వుండదు. మరెందుకు చేయాలనేది అమలు యంత్రాంగం నిరాశావాదం.

కోర్టులు-కేసులు

సరేకదా! అయితే ప్రజాసంఘాలు స్వచ్ఛంద సంస్థలు రంగంలోకి దిగితే ఏం జరుగుతున్నది. ముందుగా దురుద్దేశాలు ఆపాదించి ప్రచారం.. తర్వాత వ్యక్తిగత

దూషణలు, ఆపైన బెదిరింపులు.. చివరికి కోర్టుకు చేరితే... ఈ కేసు సారాంశం అటుంచండి.. టెక్నికల్‌గా చట్ట ప్రకారం సరైందా? లేదా? అనేది చాలంటున్నారు.. న్యాయమూర్తులు.

రాష్ట్ర మానవ హక్కుల సంఘం తీర్పు... సాహసోపేత్తమైన తీర్పు... జనహితం కోరిన బాల్యాన్ని కాపాడే నిర్ణయం.. కానీ అమలు కానీయరు. మరేం చేయాలి?

ఈ సందర్భంలో రాష్ట్ర వ్యాప్తంగా బాలల హక్కులపై రియాల్టీ షోలపై మీడియా పోకడలపై మారుమూలల్లో కూడా చర్చ జరగడం మొదటి విజయం. ఈ షోలను అత్యధికులు వ్యతిరేకించడం ఘనవిజయం. మానవహక్కుల కమిషన్‌కు అన్ని ఫిర్యాదులు రావడం మరో విజయం. ఆ కమిషన్ ఇచ్చిన నిర్ణయం నైతిక విజయం.

దీనిపై హై కోర్టు స్టే ఒక్కడుగు వెనక్కి అయినా అదీ ఈ సందర్భంలో చర్చను లోతు పరిధి పెంచడానికి అవసరమే...

తామేం చేసినా, ఎలా చేసినా తమను నియంత్రించలేరనే మీడియాను అలాగే పేట్రేగనీయాలా?

వ్యాపారం ముందు బాల్యం మానవ హక్కులు లెక్కలోనికి రావా? బాల్యానికి, భోపాల్‌కే న్యాయాన్ని ఇవ్వలేని ప్రభుత్వం, న్యాయ వవస్థ, అధికార యంత్రాంగం ఈ ప్రజాస్వామ్యానికీ, రాజ్యానికీ అపహాస్యం కాదా?

ఎవరి ప్రయోజనం కోసం ఈ సాంకేతిక విస్ఫోటనం? ఎవరి నియంత్రణలో వుండాలిది?

ఈ ప్రశ్నలు జనంలోకి వెళ్లడమే... దీనికి జవాబు, పరిష్కారం. బాల్యాన్నయినా, దేశాన్నయినా పీడ పోకడల నుండి రక్షించగలిగే జన వుద్యమమే అనే పరమసత్యం ఈ సందర్భంలో మరోసారి నిరూపితం అయింది.

పిల్లల్ని మీడియాలో వాడడంపై మార్గదర్శక సూత్రాలు రూపొందించి, చట్టం తెచ్చేదాకా అందరి మెడలు వంచడానికి ప్రజాస్వామ్య దేశంలో ఒకే ఒక ఆయుధం ఒకే ఒక్క సాధనం జనం.. జనం.. జనం...

★

కథ

మరో అజామిళుడు

- వై. కుసుమ కుమారి



గోదావరిలో బోటుప్రయాణం ఆహ్లాదకరంగా మనస్సును రంజింపచేస్తోంది. భార్య, ఇరవైఏళ్ల కొడుకుతో భద్రాచలం బయల్దేరిన సాంబమూర్తి మౌనంగా గోదావరి జలాలనే చూడసాగాడు.

భార్య మంగతాయారు భర్తనే గమనిస్తోంది. రాజమండ్రి వచ్చిన దగ్గర్నుంచి మౌనంగా ఒకింత విచారంగానే ఉన్నాడెందుకా అని ఆలోచనలో పడింది. చేత్తో కదిపింది.

"ఏమిటి అలా ఉన్నారు. ఏమయ్యింది?"

"అవున్నాన్న ఎందుకో ట్రయిన్ దిగిన దగ్గర్నుంచి మీరు అలానే ఉన్నారు. ఎప్పుడు ఏదో ఒకటి మాట్లాడుతూనే ఉంటారు. ఇప్పుడు అలా లేనే లేరు."

"తాయారూ! నీతో పెళ్లిచూపులు, ఇరువైపులా పెళ్లి చేసేద్దామన్న ఉత్సాహంలో మీకో ఆకాశరామన్న ఉత్తరంవచ్చి కొన్నాళ్లపాటు పెళ్లికి వాయిదా పడేట్లు చేసింది. ఆ తరువాత ఇరువైపులా చర్చించుకుని పెళ్లి చేసేశారు"

"అవును మీరు మంచివారు కాదు. పిల్లదాని జీవితం పాడవుతుంది. వర్థి జులాయి సాంబడు. వాడో అజామిళుడు అని ఎవరో రాశారు. ఆ ఉత్తరం ఇప్పటికీ నావద్ద ఉంది. కానీ, మీలో ఏనాడు చెడ్డ లక్షణమే చూడలేదు."

"నేనెప్పుడు ఆఉత్తరం గురించి వివరణ ఇవ్వలేదు. వాస్తవానికి ఆ ఉత్తరం నూరుశాతం నిజమే. అందులో వెతికితే అబద్ధం లేదు. నేను ఇంటర్‌లో చదువుపట్ల శ్రద్ధ లేకుండా జులాయిగా తిరిగేవాడిని. చెడ్డ సావాసాలతో ఒకసారి అమ్మ నగలు తీసుకుని పారిపోయాను. కొన్ని తక్కువ ధరకు అమ్ముకుని ఖర్చుచేశాను. ట్రయిన్‌లో నిద్రపోతుంటే ఉన్ననగలు ఎవరో దొంగిలించేశారు. ఉన్న డబ్బులతో పొట్ట నింపుకుంటూ రాజమండ్రి చేరాను. అప్పుడు గోదావరి పుష్కరాలతో కిటకిట లాడుతోంది."

"నాన్నా ఈకథ నిజంగా జరిగిందా?"

"అవున్రా నిజంగానే జరిగింది."

మంగతాయారు ఉత్కంఠగా వినసాగింది.

"నాదగ్గర డబ్బులు అయిపోయాయి. ఇక డబ్బు సంపాదనకు నేను చేయాల్సింది దొంగతనమే. అది తప్ప మరోదారి లేదు. నదీతీరంలో ఒడ్డున సామాన్లు, బ్యాగ్‌లు పెట్టుకుని ఎవరో ఒకరికి కాపలాపెట్టి వెడుతున్న వారిని చూసి ఒక బ్యాగ్ ఎత్తుకుపోయాను. అందులో కొంతనగదు దొరికింది. రెండురోజులు అక్కడ హ్యాపీగా జులాయిగా ఖర్చుచేస్తూ తిరిగాను. ఇలా నాలుగైదు బ్యాగ్‌లు కొట్టాను."

తల్లీకొడుకు నమ్మలేనట్టుగా చూసారు.

"యస్ నమ్మండి. ఒకరోజు పుష్కరాల్లో జనాలు మరింత పెరిగారు. నేను ఒక వృద్ధపురోహితుని వద్ద కూర్చుని అక్కడ పూజలు చేయిస్తున్నవారిని చూశాను. నా గురి బ్యాగుల గురించి ఆదమరిచి ఉన్న వారిమీద లగ్నమైఉంది. ఆ పురోహితుడు కంచుకంఠం అందరిని ఆకర్షించడం వలన ఆయన ద్వారా పుష్కర పూజలు చేయించుకుంటున్నారు. ఇలా పూజలు నిర్వహించేవారు కొన్నివందలమంది అక్కడ ఉన్నారు. ఈలోగా ఆవృద్ధుడు ఒరే అబ్బీ ఇలారా! చాలా సేపట్నించి చూస్తున్నా. ఏమిటి నీ కథ" అని అడిగాడు.

"అమ్మానాన్న లేరు. మాఊళ్లో సర్కార్ హాస్టల్లో ఉంటూ చదువుకుంటున్నా. పుష్కరాలు చూద్దామని వచ్చా అని చెప్పాను."

"చూస్తే బ్రాహ్మల్లా కనిపిస్తున్నావని అడిగాను, వాచకం అదే "

"అవును బ్రాహ్మలమే." అని ఇంటిపేరు చెప్పాను

"ఆరిపిడుగా ఇలా వచ్చి తగలడు. నాకు ఎక్కడో చుట్టమై ఉంటావు. కొడుకు వరస. ఒక పనిచేయ్. నేను మరి రెండు రోజులు ఇక్కడ పౌరోహిత్యం చేస్తాను. నాలుగు డబ్బులు ముడుతున్నాయి. మనూళ్లల్లో ఎవడికి పైసా ఇద్దామంటే లెక్కలు వేస్తారు. అదే ఇక్కడ బాగానే ముడుతుంది. నీకు ఎంతో కొంత ఇస్తాను. తల్లీతండ్రీ లేనివాడవు అని దగ్గర తీసుకున్నాడు. ఆ రెండురోజులు ఆయన వద్ద పనిచేశాను. ఏవో తమలపాకులు, వక్కలు, విస్తళ్లు, పెసరపప్పు లాంటివి తీసుకురమ్మంటే తీసుకురావడం వంటివి చేశాను. అక్కడ ఆవులు అద్దెకిచ్చేవారుంటారు. వాటిని తెచ్చి గోదానాలు వగైరాలు నేను సాయంచేశాను"

తల్లీకొడుకు సాంబమూర్తివైపు అదోలా చూసారు.

"ఆఖరిరోజు నేను కోటగుమ్మం వద్ద గురువుగారు అద్దెకు తీసుకున్న రూమ్‌లో పెద్దవస్త్రంలో ఉన్న పూజాద్రవ్యాలు మూట దించేసి గురువుగారు నాకు కనబడకుండా దాచుకున్న ధనం కనపడితే వెలికితీశాను. అంతా కలిసి ఎనిమిదివేలున్నాయి. నా కళ్లు పుచ్చ పువ్వులయ్యాయి. తీసుకుని కన్పించిన ట్రయిన్ ఎక్కేసి పారిపోయాను. అప్పట్లో ఆడబ్బు నాకు ఐదారు నెలలు జులాయిగా ఖర్చు చేసుకోవడానికి అవకాశం కల్పించింది."

"డాడీ మళ్లీ దొంగతనమా అంతటి వృద్ధ పురోహితున్ని మోసం చేయడమా? నాకు ఏమీ నచ్చలేదు డాడీ. ఎంత పాపం. మనకి తెలియంది కాదు ఎంతగా కంఠశోష. ఎంతగా నమ్మాడు మిమ్మల్ని" కొడుకు తీవ్రంగా నొచ్చుకున్నాడు.

"సాంబమూర్తి కొడుకు తల నిమిరాడు. ఇంక ఇక్కడ్నించే నా కథలో మలుపులు ఉంటాయి. నేనో అజామిళుడుని. నాకు ఆవృద్ధుడు ఆరోజు గోదారి తీరంలో కన్పించబట్టే నాబతుకు బాగుపడింది. నాకు పెళ్లయ్యింది. లేకుంటే ఈసరికే నా వ్యసనాలతో నేను ఈనేలతల్లిని విడిచిపెట్టి ఉండేవాడిని"

మంగతాయారు కళ్లనీళ్లు తిప్పుకుని పక్కనే కూర్చుని చెబుతున్న భర్త సాంబమూర్తి చేతిని పట్టుకుంది.

"ఇక వినండి. నేను అప్పటికే బీరులు తాగడం, మిలట్రీ హోటల్లో (అప్పట్లో నాన్‌వెజ్ హోటల్‌ను మిలట్రీహోటల్‌గా పిలిచేవారు) కక్కులు సుష్టుగా తినడం ఉండేది. కలకత్తాలో సోనాగాచిలో వైన్‌షాప్ కౌంటర్‌లో ఉండే తెలుగు వ్యక్తి నాకు పరిచయమయ్యాడు. ఏ ఉద్యోగం

లేదని నన్ను ఒక మిఠాయి తయారీ మార్వాడివద్ద పనికి కుదిర్చాడు. అతడికి ఎనిమిది కౌంటర్లు ఉండేవి. వాటికి సరుకులు ఇచ్చేసి రోజువారి కలెక్షన్‌చేయాలి. కలెక్షన్ అంటే నాకు ఆశ పుట్టింది పెద్ద ఎమౌంట్‌తో ఉడాయించొచ్చు అనిచేరాను. ముప్పూట్లా తిండి, అక్కడే కలక్షన్‌చేసి రూమ్‌కి వచ్చేసరికి రాత్రి పదయ్యేది"

ఒకసారి గోదారి పురోహితుని వద్ద దొంగిలించిన బ్యాగ్ తెరిచాను. అందులో ఒక ఉత్తరం ఉంది. చాలాసార్లు చూసినా చదవలేదు. ఇప్పుడు చదవాలని తెరిచాను.

"అమ్మా ఊర్మిళా

నీతండ్రి దీవించి వ్రాయునది

నేను కాళ్లీడ్చుకుంటూ గోదారి పుష్కరాలకు వచ్చాను. ఇక్కడ నది ఒడ్డున పౌరోహిత్యం చేయడానికి అనుకూలంగాఉంది. నీకు నీ అత్త వారికి నేనీయాల్సిన ఆఖరి పేమెంటు ఐదువేలు ఆ దేవుని దయతో సమకూర్చాను. ఈవారంలోగా ఖరగ్‌పూర్ వచ్చి చెల్లిస్తానమ్మా! తల్లి లేని పిల్లవు ముద్దుగా పెంచాను. కట్నం ఒకింత వాయిదా కోరాను. అనుకున్న సమయానికి ఈయలేదు. ఆబాధ నన్ను పీడిస్తుండగా పుష్కరాలు వచ్చాయి. ఒంట్లో బావుండడంలేదు. బిపి ఎక్కువగానే ఉంది. నీఆరోగ్యం చూసుకో తల్లీ.

అన్నట్టు ఈపుష్కరాలలో ఒక అనాథబ్రామ్మల అబ్బాయి నాకు తగిలాడు. వాడు భలే చురుగ్గా ఉన్నాడు. అప్పుడు నాకు పోయిన మన సుబ్బిగాడే గుర్తుకువచ్చాడు. అచ్చం వాడిలానే వీడు ఉన్నాడు. ఇదిగో వాడిని నాతోడుగా పెట్టుకుందామనుకుంటున్నా. వాడి చేయి చూసాను. మంచి భవిషత్ ఉంది. నీకో తమ్ముడు ఉన్నట్టే. నాతర్వాత నిన్ను వాడే చూసుకుంటాడమ్మా. నాకు పోయేకాలంలో నడిచొచ్చే కొడుకులా వచ్చాడు. నాకు కొన్నాళ్లు ఈభూమ్మిద నూకలు ఉంటే వాడిని తీర్చిదిద్దుతా !

ఆఉత్తరం పదేపదే చదివాను.

గురువుగారు రెక్కలు ముక్కలు చేసుకుని గొంతు చించుకుని సంపాదించిన ఆడబ్బు దొంగిలించి జులాయిగా ఖర్చు చేసానే అయ్యో గురుబ్రహ్మ ఎంతపాపం చేసాను. నన్ను కొడుకులా చూసుకున్నావా? గోడకు తలకొట్టుకున్నాను. కుళ్లికుళ్లి ఏడ్చాను. గబగబ బ్యాగ్‌లో మరి కొన్ని కాగితాలు వెతికాను. కోటగుమ్మంవద్ద ఒక హోటల్ ఫోన్‌నెంబర్ దొరికింది అక్కడే ఇద్దరం భోంచేసాం. ట్రంకాల్ చేసాను.

"హలో మీరు గోదారి పుష్కరాల్లో భోజనం పెట్టి డబ్బులు తీసుకోకుండా అభిమానించే వామనమూర్తిగారి బంధువును. ఆయన పుష్కరాలు అయ్యాక అక్కడ ఎన్నాళ్లు ఉన్నారు. ఏఊరు వెళ్లారు"

"ఎవరండిమీరు పురోహితులు వామనమూర్తి బంధువులంటున్నారు. ఇంతవరకు మీకు తెలియదా ఆయన పుష్కరాల చివరి రోజున తనవద్దపనిచేసిన కుర్రవెధవ తను కష్టపడి సంపాదించిన పెద్దమొత్తం తీసుకుని పారిపోయాడని తల బాదుకుని చనిపోయారు. మీకు ఏమితెలియదా?"

ఫోన్ దించేసి మరోసారి కుళ్లికుళ్లి ఏడ్చాను.

నన్ను కొడుకులా చూసుకున్న ఓగురుదేవా నన్ను మన్నించు. నా వ్యసనాలవలనే నేను దొంగనయ్యాను. మీ చావుకు కారకుడనయ్యాను. నేనెలా ఈపాపం కడుక్కోగలను. అయ్యో బ్రాహ్మణహత్యా పాతకం పొందానే. తెలియక చేసిన తప్పిదం గురుదేవా. నమ్మినవాడిని నట్టేట ముంచడం అంటే ఇదే. నేటినుంచి వ్యసనాలు వదులుకుంటాను అని ఒట్టుపెట్టుకుని అన్నీ మానుకున్నాను.

మంగతాయరు అప్పటికే ఆమె చెంపలు తడిసి పోయాయి.

"డాడీ ఆయన మీకారణంగా చనిపోయారా? ఎందుకు డాడీ ఆపనిచేసారు. మీకు తప్పు అనిపించలేదా?ఆయన కూతురు కట్నం చెల్లించకుండానే చనిపోయారా?" కొడుకు విలవిలలాడిపోయాడు.

"ఆ అడ్రసు మీదగ్గర ఉందా?ఇప్పుడు మూడింతలు ఆమె అత్తవారికి చెల్లిద్దాం" అని కళ్లు తుడుచుకుంది.

"మీరు నాకథలో ఇంతగా లీనమయ్యారు. నేనింతవరకు మీవద్ద ఎంతో మంచివానిగా ఉన్నాను. నాతొలిరూపం అదే"

నిజమే అమ్మ చెప్పినట్టుగా వామనమూర్తి కూతురు కోసం వెతికి ధనసాయం చేద్దాం అని కొడుకు వంతపాడాడు.

"పూర్తిగా వినండి. నేను వామనమూర్తి రాసుకున్న ఉత్తరంలో కూతురు చిరునామా రాసారు. ఆమె ఉండేది ఖరగ్ పూర్‌లో. ఆచిరునామాకు వెళ్లి కలుసుకోవాలనుకున్నాను. కానీ, నావద్ద ఐదు వేల రూపాయలు లేవు. అక్కణ్నించి రాత్రిపగలు కష్టపడి ఏడుమాసాల్లో ఐదువేలు సంపాదించాను. నేను పనిచేసే స్వీట్ తయారీ వాళ్లవద్ద నిజాయితీగా పనిచేయడం వలన నాజీతం పెరిగింది. నమ్మకం పెరిగింది. వారికి చెప్పి ఖరగ్‌పూర్ వెళ్లాను.

"డాడీ అలా అక్కడికి వెళ్లి ధనసాయం చేయాలని ఎందుకు అనిపించింది." కొడుకు ప్రశ్నించాడు.

"పశ్చాత్తాపం కదా! వామనమూర్తి నన్ను కొడుగ్గా చూసుకున్నామన్నారు. ఆయన కోరిక తీర్చాలి. ఆయన కూతురుకు తమ్ముడిని చేసారు. తమ్ముడిగా నేను ఆమెకు సేవలు అందించాలని అనుకుని వెళ్లాను.

***

అక్కడ ఎవరు పట్టించుకోలేదు. "రూపాయి తీసుకురారు. ఒట్టి అప్రాచ్యపు సంబంధం అని అత్త ఈసడిస్తూ నాచేతిలో పెద్ద రసగుల్లాల కుండను విసురుగా తీసుకుని లోపలకి వెళ్లిపోయింది.

వామనమూర్తిగారి అమ్మాయి వచ్చి "ఎవరయ్యా నువ్వు? మానాన్నగారు పుష్కరాలకు వెళ్లి ఏమయ్యారో తెలియదని అక్కడ మా బంధువులు చెప్పారు. నీకేమైనా తెలుసా? నిన్ను ఎప్పుడు చూడలేదే"

"అక్కా ఇదే మనం తొలిసారి కలవడం. నేను ఎవరు లేని అనాథ బ్రాహ్మడను. నన్ను నాన్నగారే చేరదీసారు. ఇక్కడ కట్నం బాకీ గురించి చెప్పారు. ఆయన పుష్కరాలకు వెళ్లి రాలేదు. నారెక్కల కష్టంతో ఆడబ్బు పట్టుకుని వచ్చాను. అక్కా ఈ తమ్ముడు బొందిలో ప్రాణమున్నంత వరకు నీకు తమ్ముడిగా సాయం చేస్తునే ఉంటాడు"

మళ్లీ అత్త విచ్చేసి "అనాథవయితేం డబ్బు తెచ్చావు. పిల్లనిచ్చుకున్న వాడికి ఆమాత్రం బాధ్యతలేదు. సరే ఏది చేతికి ఇవ్వు. అని చేతులు చాచింది. నేను అందించాను. ఆడబ్బు చూసి పొంగిపోయింది. వీడు నీకు తమ్ముడేకాడు. నాకు బంధువే. తీసుకుపోయి అక్కడెప్పుడు తినివచ్చాడో. ఇంత ముద్దపడేయ్" చెప్పి తుర్రుమంది.

అక్కణ్నించి ఖరగ్‌పూర్‌వెళ్లి అక్కను కలవడం ఎంతో కొంత ఇవ్వడం ఏడాదికి అక్కకు బావకు బట్టలు ఇవ్వడం నేటికి చేస్తునే ఉన్నాను. ఆ అక్కకు ఏకష్టం వచ్చినా నాకు చెబుతుంది. నాలో ఆమె చనిపోయిన తమ్ముడు సుబ్బిగాడిని చూసుకుంటుంది.

"డాడీ నువ్వు చేసిన తప్పును బాగానే కడిగేసావు. నీకు మరి పాపం లేదు డాడీ" కొడుకు అభినందించాడు.

"ఏలోకంలో ఉన్నా వామనమూర్తి ఆత్మ శాంతిస్తుంది" మంగతాయారు చెప్పింది.

ఆ తర్వాత నేను ఇంటి నుంచి పారిపోయి తల్లితండ్రులకు దూరం అయిపోయి వారికి గర్భశోకం కల్గిస్తున్నందుకు బాధపడి వెనక్కి వచ్చేసి వారికి అనుగుణంగా ఏతప్పు చేయకుండా జీవించాను. నాన్న వ్యాపారాలు చేసుకుంటూ జాగ్రత్తపడ్డాను. నాకు మంగతాయారుతో పెళ్లిజరిపారు. ఆపెళ్లికి ఖరగ్‌పూర్ అక్క విచ్చేసింది. అందుకే రాజమండ్రిని, గోదావరిని తలచుకుంటే వామనమూర్తి గుర్తుకు వస్తారు. నావంటి అజామిళున్ని తీర్చిదిద్దిన పుణ్యమూర్తి" అని కళ్లు తుడుచుకున్నాడు.

"డాడీ అజామిళుడు అంటేఎవరు?"

ఒక బ్రాహ్మణుని కుమారుడు. అతడు వ్యసనపరుడై ఆఖరికి దొంగతనాలు, దోపిడీలు హత్యలు చేసి చివరికి కులానికి దూరంగా అడవుల్లో జీవిస్తాడు. ఆకథలో ఎన్నెన్నో మలుపులుంటాయి. చివరి క్షణం వరకు వ్యసనంలోనే ఉంటాడు. నేనలా కాదు. ఆ మహనీయుడి మరణంతో మారిపోయాను" చెప్పి కొడుకు తల నిమిరాడు. ★

తోబుట్టువుల మధ్య గిల్లికజ్జాలు, కీచులాటలు రావడం సర్వసాధారణం. ఇది కొత్త సమస్యేం కాదు. మన తల్లిదండ్రులు, వారి తల్లిదండ్రులు ఈ సమస్యలను ఎదుర్కొన్నవారే. దీనికి వయసుతో సంబంధం లేదు. అయితే వీటిని వీలైనంత త్వరగా పరిష్కారం చేస్తే మంచిది. లేకపోతే పిల్లలు పెరిగిన కొద్దీ వారి మధ్య బేధాభిప్రాయాలు ఎక్కువవుతాయి. ఒకే వయసు లేదా ఒకటి రెండు సంవత్సరాలు తేడా ఉన్న వారిలో ఈ సమస్యలు ఎక్కువగా ఉంటాయి. మరి అందుకు కారణాలేంటో, ఎలా పరిష్కరించుకోవచ్చో చూద్దామా!

తోబుట్టువులు - కీచులాటలు

పిల్లలు తమను తల్లిదం(డులు సరిగా చూడట్లేదని, అక్కనో చెల్లెల్నో ముద్దు చేస్తున్నారని భావించినప్పుడు తోబుట్టువుల మధ్య కీచులాటలు వస్తుంటాయి. వారు పెరుగుతున్న కొద్దీ ఆ భావాలు, మనోఉద్వేగం పెరిగిపెద్దవౌతాయి. పిల్లలకు ఈ భావాలను ఎలా వ్యక్తం చేయాలో తెలియదు. అదే వారి మధ్య తగువులాటకు దారి తీస్తుంది. తల్లిదం(డులెప్పుడూ పిల్లలు కలిసిమెలిసి ఉండాలనే కోరుకుంటారు. అందులో ఎటువంటి సందేహమూ లేదు. కాకపోతే పిల్లల మధ్య చిన్న చిన్న పేచీలు సహజం. తల్లిదం(డులకు అవి చాలా చిన్నవిగా అనిపించొచ్చు. కానీ ఆ సమయంలో పిల్లలు ఆత్మవిశ్వాసం, సమస్యలను పరిష్కరించడం వంటివి నేర్చుకుంటారు.

ఒక్కోసారి ఇంట్లో మరో శిశువు పుట్టినప్పుడు కూడా ఈ సమస్య తలెత్తుతుంది. అప్పుడే పుట్టిన పాప పట్ల ఎక్కువ జా(గత్త, (పేమను చూపడం వల్ల పెద్ద వారు జలసీ ఫీలవుతారు. వయసు కూడా తోబుట్టువుల మధ్య కొట్లాటలకు కారణమవుతుంది. దగ్గర వయసువారైతే పోటీ మరీ ఎక్కువగా ఉంటుంది. ఒకటి రెండు సంవత్సరాలు తేడా ఉన్న వారి మధ్య సాధారణంగా కీచులాటలు వస్తుంటాయి. 'దానికే మంచి బట్టలు తెచ్చారు, వాడికే మంచి సైకిలు కొన్నారు' వంటి మాటలు మనం తరచుగా వింటూనే ఉంటాం.

సమస్యలను తొలగించడం ఎలా?

మన అమ్మమ్మ తాతయ్యల కాలంలో ఇటువంటి సమస్యలను ఏవో చెప్పి పరిష్కరించేవారు. కానీ ఇప్పుడది పెద్ద సమస్యగా పరిణమించింది. అయినా సరైన పథాకాన్ని ఉపయోగిస్తే కొంతకాలానికి సద్దుమణుగుతుంది. వారి మధ్య గొడవలు ఎక్కువ కాలం కొనసాగినా, లేదంటే అది తీ(వమైనా ఆశ్చర్యంలేదు.

తోబుట్టువుల మధ్య పేచీలను తొలగించడానికి తేలికైన పద్ధతులు చాలా ఉన్నాయి. అయితే రకరకాల సమస్యలకు రకరకాల పరిష్కారాలుంటాయి. అన్ని సమస్యలకూ ఒకే పరిష్కారముండదు. కాబట్టి ఆ సమస్యకు తగిన పరిష్కారాన్ని ఆలోచించి పిల్లల మధ్య ఐకమత్యాన్ని పెంపొందింపజేయాలి.

సమస్యకు మూలం ఏమిటో కనుక్కోవాలి. అలా చేయడానికి కారణమేంటో తెలియజేయాలి. ఒకరికొకరు సహకరించుకునే వాతావరణాన్ని కల్పించాలి. పరిస్థితులను అర్థం చేసుకుని వాటికి తగ్గట్టుగా నడుచుకునేట్టు పిల్లలకు అలవాటు చేయాలి. కొంతమంది పిల్లలు తమ వ్యక్తిత్వాన్ని నిరూపించుకోవాలని అనుకుంటారు. వారు తమ తోబుట్టువులకంటే వైవిధ్యంగా ఉంటారు. దానిని పెద్దలు గమనించి మెచ్చుకోవాలి. పిల్లల మధ్య కీచులాటలు జరిగినప్పుడు ఒక్కోసారి తల్లిదం(డులు దాని గురించి మాట్లాడుతుండగానే పిల్లలు అలసిపోయో, విసుగొచ్చో ఇంక ఆపేస్తారు. కాబట్టి తోబుట్టువుల మధ్య తగువులో తరచూ పెద్దలు కలుగజేసుకుంటే సమస్యను పరిష్కరించడానికి ఇదే దారని వారనుకుంటారు.

పిల్లలకు తమ సమస్యను తామే పరిష్కరించుకునే స్వేచ్ఛను, బాధ్యతను ఇవ్వాలి. ఒక్కోసారి తల్లిదం(డులు కలుగజేసుకోవడం వల్ల పిల్లలిద్దరిలో ఒక్కరికే న్యాయం జరుగుతుంది. పెద్దలు కలుగజేసుకోవడం వల్ల అది తీ(వమవుతుందని అనుకుంటే దాని జోలికెళ్లకపోవడమే మంచిది. తామంతట తాము పరిష్కరించుకునే వాతావరణాన్ని కలుగజేయాలి. దానికనుగుణంగా కొన్ని సలహాలివ్వాలి. ఆ సమయంలో ఒకరికొకరు హాని తలపెట్టుకోకుండా జా(గత్తపడాలి.

పోట్లాట అదుపు తప్పుతుందనుకున్నప్పుడు సంయమనం పాటించడం మంచిది. వారి మధ్య కుర్చీనో, సోఫానో అడ్డు పెట్టాలి. వాదనను మొదలు పెట్టిన వారిని కాస్త సముదాయించాలి. దీనివల్ల వారు వాదన ఆపేసి ఆలోచించడం మొదలు పెడతారు. వారు కొంచెం తగ్గాక తల్లిదం(డులు జా(గత్తగా వారు చేసిన తప్పేమిటో వివరించొచ్చు. దీంతో వారు తమ తప్పును తెలుసుకుని తోటి వారికి క్షమాపణ కూడా చెప్తారు.

పిల్లలు ఇంట్లోనే నేర్చుకోవడం మొదలు పెడతారు. ఎక్కువగా నేర్చుకునేది కూడా తల్లిదం(డుల దగ్గరే. పెద్దలు మరొకరితో వాదించేటప్పుడు గమనించండి. పిల్లలు దాన్ని చూసి వారు కూడా ఆ విధంగా (పవర్తించడానికి (పయత్నిస్తారు. కాబట్టి ఇంట్లో ఎప్పుడూ (పశాంతమైన వాతావరణం ఉండేట్లు చూసుకోవాలి. దీనివల్ల పిల్లలు (పేమగా మెలుగుతారు. వారి బంధం మరింత బలీయమౌతుంది.

★



చక్రాల తాబేలు

ఇది మామూలు తాబేలు కాదండోయ్. దీనికి ఇనుప చక్రాలున్నాయి. ఒకటి...రెండు కాదు. ఏకంగా 2000 చక్రాలు. 18 అడుగుల ఎత్తుంటుంది. గాట్‌బ్రెచ్ అనే పెద్దమనిషికి ఓసారి అనిపించిందంట. కారు చక్రాల రిమ్ములను వృధాగా పడేయడమెందుకు? ఏదైనా ఒక కళాఖండం చేయొచ్చుగా! అని. అలా ఆలోచించగా...ఆలోచించగా. ఈ తాబేలు మనసులో మెదిలింది. అంతే ఒక వెల్డర్ సాయం తీసుకొని ఈ తాబేలును తయారుచేయించేశాడు. అయితే తాబేలు డిప్ప కదిలేలా ఒక యంత్రాన్ని కూడా పెట్టించాలన్నది అతని ఆలోచన. సూపర్ ఐడియా కదూ.

రింగులే అందం

తుమ్మెద రెక్కల్లాంటి కేశాలు, మిలమిలలాడే రంగుల దుస్తులు, పొడవాటి మెడ వుంటేనే అమ్మాయికి అందం చందం... అంటారు వడాంగ్ తెగ ప్రజలు. బర్మావాసులైన ఈ తెగవారు అయిదారేళ్ల వయసొచ్చిన తమ అమ్మాయిల మెడలకి బంగారు రంగు రింగు తగిలిస్తారు. ఆ ఏటికాయేడు ఈ కంఠాభరణాల సంఖ్య పెరిగి పెళ్లి నాటికి ఇరవై అయిదు సెంటీమీటర్ల ఎత్తుకు చేరతాయి. ఈ రింగుల వల్ల మెడ సాగదు కానీ మెడ ఎముకలు, పక్కటెముకలు కుంచించుకుపోతాయి. అందుచేత రింగుల్ని తీసేస్తే మెడ నీరసంగా వాలిపోతుంది. ఊపిరికి ఇబ్బందులేర్పడతాయట.

తెలుసా!

సైకిల్ కార్

పేదవాడి వాహనం సైకిల్. ఒకసారి డబ్బు పెట్టి సైకిల్ కొన్నామంటే... హాయిగా జీవితాంతం వాడుకోవచ్చు. కాకపోతే అప్పుడప్పుడు గాలి కొట్టించుకోవడం, పంచర్లు వేయించుకోవడం, అరుదుగా టైర్లు మార్పించుకోవడం చేస్తుండాలి. పెద్దగా ఖర్చుండదు. అందుకే సామాన్యులు ఎక్కువమంది సైకిల్ వాడుతుంటారు. మరి ఆ సైకిల్‌ను మరింతగా ఉపయోగించగలిగితే ఎలా వుంటుంది? ఆ ఆలోచనకు

రూపమొస్తే...ఇదిగో ఇలాగే వుంటుంది. సైకిల్ వాలా తొక్కుతూ వుంటే ఆ పక్కనే తగిలించిన కార్‌లో ఎవరైనా కూర్చొని వెళ్లొచ్చు. పిల్లలూ, వికలాంగులకు ఇది బాగా ఉపయోగపడుతుంది. ఆ...సరిగ్గా స్కూటర్ సైడ్ కార్‌లాగా అన్నమాట. కాకపోతే తొక్కేవాడి పిక్కబలాన్నిబట్టి సైకిల్ వేగం వుంటుంది. ఒక ఐడియా జీవితాన్నే మార్చేస్తుందని అంటుంటే ఏమో అనుకున్నాం గానీ...సైకిల్ కార్ చూశాక నిజమే సుమీ అనిపిస్తోంది.

గడ్డి బ్రిడ్జి

మనం ఎన్నో రకాల బ్రిడ్జిలు చూస్తుంటాం. సిమెంట్‌వి, ఇనుపవైతే మనం రోజూ చూస్తుంటాం. కాకపోతే వెదురు, తాళ్లతో చేసిన బ్రిడ్జిలు అరుదుగా వుంటాయి. అవసరాన్ని బట్టి స్థానికులు ఏర్పాటు చేసుకునే బ్రిడ్జీలు కూడా అక్కడక్కడ తగులుతుంటాయి. కాకపోతే కొండకోనలు, అడవుల్లో మాత్రమే అవి కనిపిస్తాయి. ఇప్పుడు మీ ముందున్నది గడ్డి బ్రిడ్జి. దాని పొడవు ఎంతంటారా? సింపుల్‌గా 120 అడుగులే. ఇంత పొడవు బ్రిడ్జిని గడ్డితో చేశారా? అనేదేగా మీ అనుమానం. నిజంగానే ఇది పూర్తిగా గడ్డితో చేసినదే. ఇంతకూ ఇది ఎక్కడ వుందనుకుంటున్నారు? పెరూలోని కెనాస్ ప్రావిన్స్‌లో. స్థానికంగా లభించే 'ఖోయా' గడ్డితో దీన్ని తయారుచేశారు. తమాషా ఏంటంటే మళ్లీ సంవత్సరానికి దీన్ని తీసేసి తాజా గడ్డితో మరోటి తయారుచేస్తారు.



ఊ కొడతారా

ఫీజు

జమున మంచి సంపన్నురాలు. చాలా పొలం, డబ్బు, నగలు, ఖరీదైన వస్తువులు వున్నాయి. ఎందుకో ఆమెకు చూపు పోతుంది. వైద్యుణ్ణి పిలిపించి ...'నాకు చూపు రప్పిస్తే...నువ్వు కోరుకున్నంత ఫీజు ఇచ్చుకుంటాను. ఒకవేళ నువ్వు చూపు రప్పించలేకపోతే మాత్రం ఏమీ ఇవ్వను" అంటుంది.

డాక్టర్ ఇల్లంతా పరీక్షగా చూస్తాడు. ఇంటి నిండా బోలెడన్ని ఖరీదైన వస్తువులు కన్పిస్తాయి. వాటిని చూచి చికిత్స చేయడానికి అంగీకరిస్తాడు. ప్రతి రోజూ డాక్టర్ వచ్చి జమున కంట్లో ఆయింట్‌మెంట్ పెట్టి చికిత్స చేసి వెళుతుంటాడు. అయితే వెళ్లేప్పుడు ఏదో ఒక మంచి వస్తువు తీసుకెళుతుంటాడు. కొద్ది రోజులపాటు చికిత్స జరిగాక జమునకు చూపు వస్తుంది.

డాక్టర్ సంతోషంగా "అయితే ముందు అనుకున్న ప్రకారం నా ఫీజు ఇప్పించండి" అంటాడు.

జమున తనకు చూపు వచ్చిన సంతోషంలో ఇల్లంతా పరికించి చూసుకుంటుంది. ఖరీదైన వస్తువులేవీ కన్పించవు. జరిగినది ఊహించి ఫీజు ఇవ్వనంటుంది. దాంతో డాక్టర్ ఆమెను కోర్టుకు లాగుతాడు.

వైద్యం చేయించుకున్నాక ఫీజు ఇవ్వాలికదమ్మా. ఎందుకు ఇవ్వనంటున్నావు? అంటాడు.

"నాకు చూపు తిరిగి రప్పిస్తే ఫీజు ఇస్తానన్నాను. నిజమే. కానీ గుడ్డిదాన్ని కాకముందు మా ఇంట్లో వున్న కొన్ని వస్తువులు ఇప్పుడు నాకు కన్పించడంలేదు. అంటే నేను ఇంకా గుడ్డి దాన్నే కదా. అటువంటప్పుడు అతనికి ఫీజు ఎందుకివ్వాలి?" అంటుంది.

పేషెంట్ డాక్టరుకు సరిగ్గా బుద్ధి చెప్పినందుకు జడ్జి సంతోషిస్తాడు.

ఏమేం వున్నాయి

చిన్నారులూ... మీ ముందుకు ఒక విచిత్రమైన బొమ్మను తీసుకొచ్చాం. అందులో రకరకాల ప్రాణుల శరీర భాగాలున్నాయి. ఇంతకీ అవి ఏమేంటో చెప్పుకోండి చూద్దాం.

జవాబు: చిలుక, కుక్క, గొర్రె

షన్ క్విజ్

ఎవరు ఏం రాయగలరు?

శీను మిస్టరీ, హాస్య కథలు రాయలేడు. అమ్ములు తన కథలతో నవ్వించలేదు. రాము, అమ్ములుకు దెయ్యాల కథల మీద నమ్మకం లేదు. అలాగే అమ్ములు సైన్స్ కథలు కూడా రాయలేదు. ఇంక గగన్ నవ్వించే, భయపెట్టే కథలు రాస్తాడు. ఇప్పుడు చెప్పండి. ఎవరు ఎలాంటి కథలు రాస్తారు?

ఎన్ని చొక్కాలు?

నాకు రెండు తప్ప అన్నీ ఎర్ర చొక్కాలే వున్నాయి. నాకు రెండు తప్ప అన్నీ నీలం చొక్కాలే వున్నాయి. నాకు రెండు తప్ప అన్నీ ఆకుపచ్చ చొక్కాలే. మొత్తం నాకు ఎన్ని చొక్కాలున్నాయి?

కవల బొమ్మలు

నేస్తాలూ! ఇక్కడ ఐదు బొమ్మలున్నాయి చూశారుగా. వాటిలో రెండు మాత్రం అచ్చుగుద్దినట్టు ఒకేలా వున్నాయి. అవేవో కనిపెట్టండి చూద్దాం.



రంగులు వేద్దామా

హాయ్ నేస్తాలూ! మీకు రంగులు అద్దడమంటే చాలా ఇష్టంకదా. అందుకే ఇవాళ రంగుల పజిల్ తీసుకొచ్చాం. ఈ బొమ్మలో బోలెడన్ని ప్లస్ గుర్తులు, చుక్కలు వున్నాయి. ఆ గుర్తులున్న చోట మేం చెప్పిన రంగులు అద్దితే ఇక్కడ దాక్కున్న ప్రాణి బయటికొస్తుంది. మరి రెడీనా...

ప్లస్: నలుపు, ఒక చుక్క: పసుపు, రెండు చుక్కలు : ఎరుపు



తబలా కావాలా?

హాయ్ చిన్నారులూ... మీకు తబలా వాయించడమంటే ఎంతో ఇష్టమంటకదా. మాకు తెల్సిందిలే. అందుకే ఈ వారం మీకు తబలా చేయడమెలాగో నేర్పిద్దామనుకుంటున్నాం. మరి రెడీనా.

చేసేద్దాం

కావాల్సిన వస్తువులు: కొబ్బరి చిప్ప ఊలు, తెల్ల కాగితం, నల్ల స్కెచ్ పెన్ను కత్తెర, రెండు మందపాటి గాజులు.

చేయాల్సిన విధానం :

ముందు కొబ్బరి చిప్పను శుభ్రం చేయాలి. లోపలి కొబ్బరి, పైన పీచు తీసేసి నున్నగా చేయాలి. ఇప్పుడు ఊలు తీసుకొని బొమ్మలో చూపించినట్టుగా చుట్టాలి. అయితే చివరికి రెండు ఊలు చివర్లను కలిపి కొబ్బరి చిప్ప కింద ముడివేయాలి. ఇంక తెల్ల కాగితం తీసుకొని కొబ్బరి చిప్ప పైభాగాన్ని మూసి వేసేంతదిగా కత్తిరించుకోవాలి. చక్కగా గుండ్రంగా వుంటే బావుంటుంది. సరిగ్గా ఈ కాగితం మధ్యలో మరో సున్నా గీసుకొని నలుపు స్కెచ్‌తో నింపుకోవాలి. ఇప్పుడు గమ్‌తో దీన్ని కొబ్బరి చిప్ప మీధ అతికించాలి. చివరిగా ఈ చిప్పను మందపాటి గాజు మీద పెట్టాలి. కొద్దిగా ఒక పక్కకు వంగినట్టు అమర్చితే మరింత అందంగా వుంటుంది. ఇలా రెండు తబలాలు చేసి పక్క పక్కన పెడితే చూడముచ్చటగా వుంటాయి. ఆనక ఏ షోకేస్‌లోనో అమర్చితే అందరికళ్లూ వాటి మీదే.

మొత్తం ఎన్ని ?

రాజుకు పి.టి సార్‌గా ఉద్యోగం వచ్చింది. ఎంతో ఉత్సాహంగా ఉద్యోగంలో చేరాడు. కాకపోతే పాపం ఆ స్కూలు పిల్లలు కూసింత అల్లరిపిల్లలు. ఆటలైతే ఆడుకుంటారుగానీ. ఆట వస్తువులను జాగ్రత్తగా దాచుకోరు. స్టోర్ రూమ్‌లో ఎలా పడితే అలా పడేస్తారు. అదే రాజుసార్‌కు సమస్యగా తయారైంది. ముందు స్టోర్ రూమ్‌లో చిందరవందరగా పడున్న క్రికెట్ బ్యాట్లను లెక్కబెట్టి చక్కగా సర్దాలి. వాటిని లెక్కించడంలో మీరు సార్‌కు సాయం చేయొచ్చుగా.



జవాబు: మొత్తం బ్యాట్లు 25.

హా...హా

గాలి దిశ



(మధ్యవర్తి ఓ వ్యక్తికి ఇల్లు చూయిస్తూ...)

మధ్యవర్తి: ఈ ఇంటికి సూపర్ లాభాలు, కొద్దిగా నష్టాలు వున్నాయి సార్.

వ్యక్తి: మొదట నష్టాలేంటో చెప్పు.

మధ్యవర్తి: ఇంటికి అటువైపు ఎండు చేపల మార్కెట్, ఇటువైపు జంతువుల తోళ్ల మార్కెట్ వుంది సార్. వాటి నుంచి అప్పుడప్పుడు వాసన వస్తుంటుంది. సర్దుకుపోవాలి.

వ్యక్తి: ఆ...ఇప్పుడు లాభాలు చెప్పు.

మధ్యవర్తి: ఏం లేదు సార్. గాలి ఎటువైపునుంచి వీస్తోందో తెల్సుకోవచ్చు.

చెయ్యి జారింది

సుందర్: అమ్మా, నువ్వు ఎప్పుడూ చెప్తుంటావే! ఒక ఫ్లవర్‌వాజ్ తరతరాలుగా వస్తోందని.

తల్లి: అవును కన్నా. మా తాతకు వాళ్ల తాత ఇచ్చాడు. వాళ్ల తాతకు వాళ్ల తాత ఇచ్చాడు. ఇప్పుడు మనకు మన తాత ఇచ్చాడు. దాన్ని నీకు ఇస్తాను.

సుందర్: కానీ మాకు అంత అదృష్టం లేదమ్మా.. ఇందాక చెయ్యి జారి కింద పడిపోయింది.

మాటల కోట - 6

రూపకల్పన : వెంకట సుబ్బారావు కావూరి

1		2	■	■	3		4	5
	■	6		■		■	7	
8	9		■	10			■	
■	11		12	■		■	■	
13		■	14	15	■	16	17	
■		■	18			■		■
19	■	20	■		■	21		22
23	24		■		■		■	
25				■	26		■	

అడ్డం

1. క్రాంతివంతమయిన తెలుగువారి పంటల పండుగ (3)
3. ఇంటర్‌నెట్‌ను మాతృభాషీకరించండి (4)
6. అప్పిచ్చేవాడు ఇచ్చేది (2)
7. దోమకాటుతో కాలికొచ్చే రోగం తిరగబడింది (2)
8. రాగంలో ఎత్తు-పల్లం అటు నుంచి ఇటు (3)
10. అబ్బ... వినగానే నోట్లో లాలాజలం ఊరే రుచిలో గందరగోళం జరిగింది. ఆద్యంతాలు ఒకటే (3)
11. నేర్పుగల మహిళ (3)
13. వొళ్లు వేడెక్కితే ఇదే (2)
14. రావటమే... పొట్టి అయింది (2)
16. పెళ్లికొడుకు. వధువుకు తోడు (3)
18. ఇతరము అటు నుంచి ఇటు (3)
21. శ్రీతో ప్రారంభమయ్యే తాఖీదు అటు నుంచి ఇటు ముట్టింది (3)
22. వివాహం, జీవనం, కాపురం (3)
24. పుస్తక భాండాగారం (4)
25. పొందికయిన పంట గడ్డి (2)

నిలువు :

1. చేవ్రాలు (3)
2. సంప్రదాయ పిండి మర. ఇప్పటికీ మన పల్లెల్లో ఇది తిరుగుతూనే ఉంది (4)
3. రాణిగారి నివాసం (4)
4. బడాయి, హొదా తలకిందులయింది మరి (2)
5. వినాయకుడే (5)
9. తేనె (4)
12. కిరాయి. సొంతం కాదు. అద్దెకు తీసుకున్నది (3)
15. ఖచ్చితమైన (4)
17. బెండకాయ, బ్రహ్మచారి ఈ దశకు చేరితే పనికి రారని కిందనుంచి తెలుగు నానుడి (3)
19. సంపూర్ణమైన (3)
20. సీతారాముల తనయుడు. కిందనుంచి పైకెగిశాడు గానీ కుశుడు కాదు (3)
21. భారత పాలకపక్షాల నేతలు నోరు తెరిస్తే ఇది తప్పక ఉండాల్సిందే (3)
22. శ్రీశ్రీ తొలిసగం (3)
23. రాజీవ్‌గాంధీ హత్యోదంతం మానవబాంబు పైకెళ్లింది (2)

మాటలకోట - 5 జవాబు

1 శ్రీ	త	2 ల	3 పా	4 నీ	యం	■	5 దు	6 విం
తా	■	7 త	వు	డు	■	8 ప	■	త
9 కా	10 రా	గా	రం	■	11 వ్య	థ	■	ప
12 లం	గ	రు	■	13 ప	■	కం	15 న	14 శు
■	మ	■	16 నె	గ	డు	■	17 ఆ	వు
18 కో	యి	19 ల	పా	లు	■	20 అ	■	■
లా	■	ర	■	■	21 గ	ణ	22 గ	ణ
22 టం	24 క	శా	25 ల	■	26 మూ	కు	డు	■
■	27 ను	పా	క	ప	■	28 వ	వు	ధు

గురు-శిష్యులు





పూర్వం దేవ శర్మ అనే సన్యాసి వుండేవాడు. ఆయన దగ్గర అనేక మంది శిష్యరికం చేసేవారు. ఎందరో భక్తులు ఆయన ఆశీస్సులు తీసుకెళ్లేవారు. వీరంతా ఆయనకు ఏదో ఒకటి సమర్పించి వెళ్తుండేవారు. వారిచ్చిన ఖరీదైన బట్టలు, వస్తువులు అమ్మి సొమ్ము చేసుకునేవాడాయన. ఇంత వరకు బాగానే వుంది. కాకపోతే తను పోగుచేసిన సొమ్మును ఎక్కడ దాచాలి? సంచార జీవితం గడిపే తనకేమైనా భవనాలా? పాడా? పైగా ఎవరినీ నమ్మేవాడు కాడు. అందుకే డబ్బంతా ఒక గుడ్డ మూటలో పెట్టుకుని వెంట తీసుకెళ్లేవాడు. ఎంత మంచి శిష్యుడికి కూడా ఆ మూటను ఒక్క క్షణం కూడా ఇచ్చేవాడు కాదు. అయితే ఇదంతా ఆషాఢభూతి అనే దొంగ కంట్లో కూడా పడింది. వాడి కంట్లో పడితే ఏదైనా సరే మాయం కావాల్సిందే.

"మూట చూస్తే పెద్దగా వుంది. సొమ్ము కూడా దండిగానే వుండొచ్చు. ఎన్ని వేషాలేసైనా సరే దాన్ని సొంతం చేసుకోవాలి" అనుకున్నాడు.

★★★

శిష్యుడు అవతారమెత్తి దేవశర్మ దగ్గరకు చేరతాడు ఆషాఢభూతి. అమాయకంగా వినయ విధేయతలు ప్రదర్శిస్తాడు. తనను శిష్యుడిగా స్వీకరించమని వేడుకుంటాడు. అతని వినమ్రత చూసి దేవశర్మకూడా అంగీకరిస్తాడు. ఓసారి ఒక గ్రామం వెళ్లి వచ్చేప్పుడు ఆషాఢభూతి పంచెకు చీపురు పుల్ల ఒకటి అతుక్కుంటుంది. ఎప్పటికో చాలా దూరం వచ్చాక దాన్ని చూసుకుని బాధపడిపోతాడు. గురువుగారి అనుమతితో దాన్ని తిరిగి యజమానికి చేర్చి వస్తానంటాడు. అతని కంగారు, నిజాయితీ చూచి సంబరపడిపోతాడు.

"చీపురు పుల్లయినా సరే... పరాయి వాళ్ల సొమ్ము అస్సలు తాకడు. ఇటువంటివాడు శిష్యుడిగా రావడం నా అదృష్టం" అనుకుంటాడు దేవశర్మ.

ఆనాటి నుంచి ఆషాఢభూతి ఆయన ప్రియశిష్యుడైపోతాడు.

★★★

ఓరోజు గురువుగారు, ఆషాఢభూతి కలిసి పక్క గ్రామం వెళ్లాల్సి వస్తుంది. చీకటి పడిపోవడంతో ఆరాత్రికి అక్కడే వుండాల్సి వస్తుంది. గురువు దగ్గర డబ్బు సంచి వుందికదా. దాన్ని ఎక్కడైనా దాచిపెడితేగానీ ప్రశాంతంగా నిద్ర పోవడానికి లేదు. అందుకే చెట్టు చాటుకెళ్లొస్తానని చెప్పి డబ్బు మూటతో సహా వెళతాడు. ఒక గొయ్యి తీసి అందులో మూట పెట్టి పూడ్చిపెడతాడు.

అయితే అలా వెళ్లిన గురువుగారికి ఆ పక్కనే హోరాహోరీగా జరిగే గొర్రెల పోటీ కనిపిస్తుంది. ఒకసారి చూసి వెళదామనుకున్న ఆయన...రెండు గొర్రెల మధ్య జరిగే ఉత్కంఠపూరిత పోరును చూచి ఆగిపోతాడు. ఆ రెంటిలో ఏది గెలుస్తుందో చూడాలనుకుని ఆగిపోతాడు. అయితే వీటిని చూచి ఒక నక్క అక్కడికొస్తుంది. అవి రెండూ కొమ్ములతో పొడుచుకుంటూ రక్తమోడి వుంటాయి. ఆ రక్తాన్ని చూచిన నక్క లోలోన ఎంతో సంతోషపడుతుంది. ఆ రెండూ పోటీలో చనిపోతే తనకు మంచి విందు దొరుకుతుందనుకుంటుంది. వాటిని రెచ్చగొట్టడానికి రెంటి మధ్యలోకి వెళుతుంది. అయితే ఆ కొమ్ములు గుచ్చుకుని అదే చనిపోతుంది. నక్క చనిపోవడం గురించే తీవ్రంగా ఆలోచిస్తూ దేవశర్మ తన శిష్యుడి దగ్గరకు బయలుదేరతాడు. తీరా చూస్తే ఆషాఢభూతి కనిపించడు.

★★★

గురువుగారు గొర్రెలపోరు చూస్తూ మైమరచిపోవడాన్ని ఆషాఢభూతి గమనిస్తాడు. తను ఎంతగానో ఎదురు చూసిన సమయమదేననుకుంటాడు. మట్టి తవ్వి డబ్బు సంచి తీసుకుని పరారవుతాడు.

★★★

శిష్యుడు కనిపించకపోవడంతో గురువుగారు భయంతో వణికిపోతాడు. వెంటనే తను డబ్బు దాచిన చోటికెళ్లి చూస్తాడు. ఖాళీ గొయ్యి వెక్కిరిస్తూ కనిపిస్తుంది.

"ఓ...నేను ఎంత మతిలేనివాణ్ణి. ఒక మోసగాడిని, దొంగను శిష్యుడిగా స్వీకరించానే. ఇప్పుడు ఈలోకంలో నాకంటూ వున్నదంతా పోగొట్టుకున్నానే. ఏం చేయాలి?" అంటూ ఏడుస్తూ... నివాసానికి బయలుదేరతాడు.

-చూటీ

పార్కంటే ఇదే!



'ఇంత భీకరమైన బొమ్మలు ఎక్కడున్నాయబ్బా...' అని ఆశ్చర్యపోకండి. వియత్నాంలోని ఓ అమ్యూజ్‌మెంట్ పార్క్‌లో దర్శనమిస్తాయి. వీటికి రెట్టింపు భయపెట్టే బొమ్మలు, ఆటలు, గుహలు... అక్కడున్నాయి. గబ్బిలాల గుహలో ఎన్ని వందల గబ్బిలాలు వేళ్లాడుతూ కన్పిస్తాయో! ఇదేనా!! దీనికి పోటీగా మొసళ్ల కార్నర్ కూడా వుంది. ఇక వాటి సంగతి చెప్పేదేముంది? అయితే ఒక్క మాట. పిరికివాళ్లు ఇక్కడకు వెళ్లకపోవడమే బెటర్. కాకపోతే కూసింత కిక్కు కోరుకునేవాళ్లు మాత్రం సరదాగా వెళ్లిరావచ్చు. వాళ్ల నోటి వెంట 'అసలు పార్కంటే ఇదే బాస్' అని రాకపోతే అప్పడడగండి.